ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com


నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -352 పేజీలు - 08 వెల - 04/- శుక్రవారం 21 నవంబర్ 2025

## గవర్నర్లు, రాష్ట్రపతికి బిల్లుల ఆమోదంపై

# కాలపరిమితి విధించలేం



### సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం తీర్పు

**బిల్లుల ఆమోదానికి రాష్ట్రపతి, గవర్నర్లకు కాలపరిమితి లేదు:**

**అనవసర జాప్యం చేస్తే న్యాయస్థానాలు జోక్యం చేసుకోవచ్చు**

**'డీమ్డ్ అసెంట్' అనే భావన రాజ్యాంగ విరుద్ధమని స్పష్టీకరణ**

**ఆమోదం నిరాకరిస్తే బిల్లును అసెంబ్లీకి తిరిగి పంపాల్సిందే**

**సీజేఐ గవాయ్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం తీర్పు**



**నవంబర్ 20ఆంధ్ర ప్రగతి**
రాష్ట్ర శాసనసభలు ఆమోదించిన బిల్లులకు గవర్నర్లు, రాష్ట్రపతి ఆమోదం తెలిపేందుకు ఎలాంటి కాలపరిమితి నిర్దేశించలేమని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అయితే, బిల్లుల ఆమోదంలో గవర్నర్లు అనవసరంగా, అంతులేని జాప్యం చేస్తే న్యాయస్థానాలు జోక్యం చేసుకోవచ్చని, నిర్ణీత సమయంలోగా నిర్ణయం తీసుకోవాలని ఆదేశించవచ్చని తేల్చిచెప్పింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 143 ప్రకారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేసిన రిఫరెన్స్‌పై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం మంగళవారం తన అభిప్రాయాన్ని వెల్లడించింది. మిగతా 2లో...




# నితీశ్ ప్రమాణం

### 27మంది మంత్రులు కూడా ప్రమాణం

### ప్రమాణం చేయించిన గవర్నర్

### హాజరైన మోడీ, అమిత్ షా, చంద్రబాబు



పాట్నా, **నవంబర్ 20ఆంధ్ర ప్రగతి**
బిహార్ సీఎంగా జేడీయూ అధినేత నితీశ్ కుమార్ గురువారం ప్రమాణస్వీకారం చేశారు. సిఎంగా ఆయన ప్రమాణస్వీకారం చేయడం ఇది పదోసారి. పట్నాలోని గాంధీ మైదానంలో నితీశ్‌తో పాటు 27 మంది మంత్రులు ప్రమాణస్వీకారం చేయగా.. సామ్రాట్ చౌదరీ, విజయ్ కుమార్ సిన్హాలకు డిప్యూటీ సీఎం పదవులు దక్కాయి. గవర్నర్ అరీఫ్ మహ్మద్ ఖాన్ సిఎం, మంత్రులతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్ షా, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు తదితరులు హాజరయ్యారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అదరగొట్టింది. మొత్తం 243 అసెంబ్లీ సీట్లకు నితీశ్ కుమార్ మిగతా 2లో...

# తిరుమల కు రాష్ట్రపతి ముర్ము



తిరుమల, **నవంబర్ 20ఆంధ్ర ప్రగతి**
: రెండ్రోజుల పర్యటన నిమిత్తం భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తిరుమల చేరుకున్నారు. శ్రీపద్మావతి విశ్రాంతి గృహం వద్ద ఏపీ హోం మంత్రి వంగలపూడి అనిత, తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు, బోర్డు సభ్యులు పనబాక లక్ష్మి, జానకీదేవి, భానుప్రకాశ్‌రెడ్డి, తితిదే అదనపు ఈవో వెంకయ్య చౌదరి.. రాష్ట్రపతికి స్వాగతం పలికారు. శుక్రవారం ఉదయం తిరుమల శ్రీవారిని రాష్ట్రపతి దర్శించుకోనున్నారు. అంతకు ముందు రేణిగుంట విమానాశ్రయం నుంచి ద్రౌపది ముర్ము తిరుచానూరు వెళ్లి శ్రీపద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు.

## సిబిఐ కోర్టుకు
# హాజరైన జగన్

**వ్యక్తిగత హాజరు తో పూర్తయిన లాంఛనం**

**జగన్ రాకతో అభిమానుల హల్‌చల్**



హైదరాబాద్, **నవంబర్ 20ఆంధ్ర ప్రగతి**
అక్రమాస్తుల కేసులో వైకాపా అధ్యక్షుడు, మాజీ సీఎం జగన్ సీబీఐ ప్రత్యేక కోర్టుకు హాజరయ్యారు. న్యాయమూర్తి ఎదుట విచారణకు వచ్చారు. విజయవాడ నుంచి బేగంపేట ఎయిర్‌పోర్టుకు వచ్చి అక్కడి నుంచి నాంపల్లిలోని కోర్టుకు ఆయన చేరుకున్నారు. విచారణ అనంతరం జగన్ అక్కడి నుంచి లోటస్‌పాండ్‌కు వెళ్లిపోయారు. మరోవైపు వైకాపా నేత పేర్ని నాని, మరో ముగ్గురు నేతలను కోర్టు లోపలికి పోలీసులు అనుమతించలేదుమిగతా 2లో...

## కె టి ఆర్ పై విచారణకు
# గవర్నర్ అనుమతి

**ఫార్ములా -కారు రేసు కేసు విచారణకు గవర్నర్ అనుమతి**



హైదరాబాద్, **నవంబర్ 20ఆంధ్ర ప్రగతి**
మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు బిగ్ షాక్ తగిలింది. ఈ ఫార్ములా -కారు రేసు కేసుకు సంబంధించి ఆయనపై విచారణ చేపట్టేందుకు గవర్నర్ అధికారికంగా అనుమతి మంజూరు చేశారు. ఈ కేసులోనిధుల దుర్వినియోగంపై విచారణ కొనసాగించేం దుకు గవర్నర్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. మిగతా 2లో...

# ఆపరేషన్ సంభవ్ సక్సెస్

**ఇది ఇకముందూ కొనసాగుతుంది**

**రంపచోడవరంలో ఎన్‌కౌంటర్ ప్రాంతంలో పర్యటన**

**స్వాధీనం చేసుకున్న ఆయుధాలను పరిశీలించిన డిజిపి**



రంపచోడవరం, **నవంబర్ 20ఆంధ్ర ప్రగతి**
ఏపీలో ఆపరేషన్ సంభవ్ సక్సెస్ అయ్యిందని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా అన్నారు. గురువారం ప్రత్యేక హెలికాప్టర్‌లో రంపచోడవరం చేరుకున్న డీజీపీ.. ఏవోబీ ప్రాంతంలో ఏరియల్ సర్వే చేశారు. ఆపై జిల్లాలోని మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో జరిగిన రెండు వరుస ఎన్ కౌంటర్లలో మావోయిస్టుల నుంచి స్వాధీనం చేసుకున్న ఆయుధాలను పరిశీలించారు. ఎకే 47 గన్స్, రైఫిల్, పేలుడుకు ఉపయోగించిన వస్తువులను పరిశీలించారు. మిగతా 2లో...

## దాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

**తుపాను హెచ్చరికల నేపథ్యం**

**క్షేత్రస్థాయిలో పర్యటించిన రైతులతో చర్చించిన నాదెండ్ల**


2లో.

# నిఖత్ పసిడి పంచ్

**9 స్వర్ణాలు కొల్లగొట్టిన భారత్**

**మొత్తం 20 పతకాలతో అదుర్స్**

**వరల్డ్ బాక్సింగ్ కప్ ఫైనల్స్**

గ్రేటర్ నోయిడా: **నవంబర్ 20ఆంధ్ర ప్రగతి**
వరల్డ్ బాక్సింగ్ కప్‌లో భారత బాక్సర్లు పతకాల పంట పండించారు. మొత్తం 20 మంది బరిలోకి దిగితే.. అందరికీ పతకాలు లభించాయి. మనోళ్లు ఏకంగా 9 స్వర్ణాలతో అదరగొట్టారు. మహిళా బాక్సర్లు నిఖత్ జరీన్ (51 కిలోలు), మీనాక్షి హుడా (48 కి), ప్రీతి పవార్ (54 కి), జాస్మిన్ లంబోరియా (57 కి), పర్వీన్ (60కి), మిగతా 2లో...




# దేశమంతా సన్నబియ్యం ఇవ్వండి

**కేంద్రమంత్రికి సీఎం రేవంత్‌రెడ్డి సలహా**

**రాష్ట్రంలో ఈ పథకం సక్సెస్ అయ్యిందని వెల్లడి**

**దీనివల్ల బియ్యం ధరలు స్థిరపడ్డాయని వివరణ**

**సీఎం విజ్ఞప్తులపై సానుకూలంగా స్పందించిన కేంద్రమంత్రి ప్రహ్లాద్‌జోషి**


2లో.

# నితీశ్ ప్రమాణం

(మొదటి పేజీ తరువాయి)

నేతృత్వంలో ఎన్డీయే ఏకంగా 202 సీట్లు దక్కించుకుంది. బీజేపీ 101 సీట్లలో పోటీ చేసి 89 చోట్ల గెలుపొందింది. 101 సీట్లలోనే పోటీ చేసిన జేడీయూ 85 చోట్ల విజయం సాధించింది. తాజాగా ప్రమాణస్వీకారం చేసిన 27 మంత్రుల్లో.. 14 మంది బీజేపీ నుంచి కాగా, 9 మంది జేడేయూకు చెందిన నేతలు. బిహార్‌లో సీఎం నితీశ్ కుమార్ దాదాపు 19 ఏళ్లు పదవిలో ఉన్నారు. 2000 సంవత్సరంలో ఏడు రోజులు మాత్రమే సీఎంగా పని చేశారు. ఇప్పుడు ఎన్డీయే కూటమి మళ్లీ ఆయనకే పగ్గాలు అప్పగించడంతో పదోసారి సీఎంగా ప్రమాణం చేశారు. పదోసారి బిహార్ సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన నితీశ్ కుమార్‌కు ప్రధాని నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు. 'సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన నితీశ్ కుమార్‌కు నా హృదయపూర్వక శుభాకాంక్షలు. నితీశ్ రాజకీయంలో ఎంతో అనుభవం ఉన్న నాయకుడు. రాష్ట్రంలో మంచి పాలన అందించిన వ్యక్తి అనే అద్భుతమైన రికార్డు ఆయనకు ఉందని ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు.

# ఆపరేషన్ సంభవ్ సక్సెస్

(మొదటి పేజీ తరువాయి)

అనంతరం డీజీపీ మీడియాతో మాట్లాడుతూ.. మారేడుమిల్లిలో జరిగిన రెండు ఎన్ కౌంటర్లలో 13 మంది మావోయిస్టులు మృతి చెందారని తెలిపారు. 50 మంది మావోయిస్టులను అరెస్ట్ చేశామన్నారు. ఈ ఏడాది జూన్‌లో రంపచోడవరంలో జరిగిన ఎన్ కౌంటర్‌లో లొంగిపోవాలని మావోయిస్టులను హెచ్చరించామని తెలిపారు. మావోయిస్టులు లేని ఏపీగా చేయాలనుకున్నామని వెల్లడించారు. ఆపరేషన్ సంభవ్ కొనసాగుతుందని డీజీపీ హరీష్ గుప్తా స్పష్టం చేశారు. కాగా.. రెండు రోజుల క్రితం అల్లూరు సీతారామరాజు జిల్లా మారేడుమిల్లిలో జరిగిన రెండు ఎన్‌కౌంటర్లలో అగ్రనేతలు నేలరాలిన విషయం తెలిసిందే. మొదటి ఎన్‌కౌంటర్‌లో మావో అగ్రనేత హిడ్మా, ఆయన సతీమణితో పాటు.. నలుగురు మావోయిస్టులు మరణించారు. రెండో రోజు జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఏడు మంది మావోలు హతమయ్యారు. వీరిలో కీలక నేతలు కూడా ఉన్నారు. ఎన్‌కౌంటర్ జరిగిన ప్రాంతంలో లభించిన డైరీ ఆధారంగా ఏపీలోని పలు జిల్లాల్లో పోలీసులు, గ్రేహౌండ్స్, ఆక్టోపస్ బలగాలు సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. దాదాపు 50 మంది మావోయిస్టులను అదుపులోకి తీసుకున్నారు. వారికి వైద్య పరీక్షల అనంతరం ఆయా జిల్లాల కోర్టులో హాజరుపర్చగా.. కోర్టు వారికి రిమాండ్ విధించిన విషయం తెలిసిందే.

# సిబిఐ కోర్టుకు హాజరైన జగన్

(మొదటి పేజీ తరువాయి)

. దీంతో వారు గేట్ వద్దే నిలుచున్నారు. ఈ కేసులో 2013 సెప్టెంబర్ నుంచి జగన్ బెయిల్‌పై ఉన్నారు. ఇప్పుడు కూడా వ్యక్తిగత హాజరు నుంచి తనకు మినహాయింపు ఇవ్వాలని ఆయన కోరగా సీబీఐ తీవ్రంగా వ్యతిరేకించింది. ఆరేళ్లుగా జగన్ కోర్టుకు ప్రత్యక్షంగా హాజరవడం లేదని, ఈ కేసుల్లో డిశ్చార్జి పిటిషన్లపై రోజువారీ విచారణ జరుగుతున్నందున ప్రత్యక్షంగా హాజరవ్వాలని సీబీఐ తెలిపింది. దీంతో ఈ నెల 21లోగా వ్యక్తిగతంగా హాజరవ్వాలని కోర్టు ఆదేశించింది. ఈ నేపథ్యంలో ఒకరోజు ముందే ఆయన కోర్టుకు హాజరయ్యారు. అక్రమాస్తుల కేసులో వైకాపా అధ్యక్షుడు జగన్ సీబీఐ కోర్టుకు హాజరుకానున్న నేపథ్యంలో బేగంపేట ఎయిర్‌పోర్ట్ వద్ద వైకాపా కార్యకర్తలు హల్‌చల్ చేశారు. కొందరు రప్పా రప్పా అంటూ నినాదాలు చేశారు. ఎయిర్ పోర్టు లోపలికి చొచ్చుకెళ్లే ప్రయత్నం చేయగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో వారితో వాగ్వాదానికి దిగారు. మరోవైపు సీబీఐ కోర్టు వద్ద పెద్ద ఎత్తున పోలీసులు మోహరించారు.

# గవర్నర్లు, రాష్ట్రపతికి బిల్లుల ఆమోదంపై కాలపరిమితి విధించలేం

(మొదటి పేజీ తరువాయి)

గవర్నర్ నిర్ణయం తీసుకోకపోతే, కోర్టులే బిల్లుకు ఆమోదం తెలిపినట్లుగా భావించే "డీమ్డ్ అసెంట్" అనే భావన రాజ్యాంగ స్ఫూర్తికి, అధికారాల విభజన సిద్ధాంతానికి విరుద్ధమని ధర్మాసనం పేర్కొంది. ఇది న్యాయవ్యవస్థ కార్యనిర్వాహక విధులను స్వీకరించినట్లే అవుతుందని అభిప్రాయపడింది.

అదే సమయంలో, ఆర్టికల్ 200 ప్రకారం గవర్నర్ ఒక బిల్లుకు ఆమోదం నిరాకరిస్తే, దానిని తప్పనిసరిగా అసెంబ్లీకి తిరిగి పంపాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అలా చేయకుండా తన వద్దే అట్టిపెట్టుకోవడం సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొంది. గవర్నర్ల విచక్షణాధికారాల వినియోగంపై న్యాయసమీక్ష చేయలేనప్పటికీ, వారు సుదీర్ఘకాలం పాటు ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా ఉంటే మాత్రం కోర్టులు జోక్యం చేసుకోవచ్చని తెలిపింది.గవర్నర్లకు కాలపరిమితి విధించడంపై గతంలో తమిళనాడు గవర్నర్ కేసులో ఇద్దరు న్యాయమూర్తుల బెంచ్ ఇచ్చిన తీర్పు నేపథ్యంలో రాష్ట్రపతి ఈ రిఫరెన్స్ చేశారు. దీనిపై పది రోజుల పాటు విచారణ జరిపిన ధర్మాసనం, ఈ మేరకు స్పష్టతనిచ్చినట్లు లైవ్‌లా తన కథనంలో పేర్కొంది. ఈ తీర్పుతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య తరచూ తలెత్తుతున్న ఈ వివాదానికి తెరపడినట్లయింది.

## బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం

### 48 గంటల్లో వాయుగుండంగా మారే అవకాశం

అమరావతి, **నవంబర్ 20ఆంధ్ర ప్రగతి** నైరుతి బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం, రాబోయే 48 గంటల్లో వాయుగుండంగా మారే అవకాశాలు ఉండడంతో ఆంధ్రప్రదేశ్‌కు తుపాను ప్రమాదం పొంచి ఉందని వాతావరణ అధికారులు వెల్లడించారు. ఆగ్నేయ బంగాళాఖాతంలో శనివారం అల్పపీడనం ఏర్పడి పశ్చిమ-వాయవ్య దిశగా కదులుతూ వాయుగుండంగా బలపడే అవకాశముందని పేర్కొన్నారు.

కొనసాగుతున్న అల్పపీడనం కారణంగా రాబోయే 24 గంటల్లో ప్రకాశం, బాపట్ల,కృష్ణా, తిరుపతి, చిత్తూరు, శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు పడవచ్చని తెలిపారు. శని, ఆదివారాల్లో ఓ మోస్తారు నుంచి తేలికపాటి వర్షాలు కురిసే అవకాశముందని వెల్లడించారు. అల్లూరి జిల్లా జి.మాడుగులలో4.6 డిగ్రీల అత్యల్ప ఉష్ణోగ్రత నమోదైంది. ముంచంగిపట్టులో 5.8, చింతపల్లిలో 6.8, డుంబ్రిగూడలో 7.8 కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

-----

## నకిలీ సంస్థలకు విరాళాలు ఇవ్వొద్దు: టిటిడి ఛైర్మన్

తిరుమల, **నవంబర్ 20 (రిపబ్లిక్ న్యూస్)** భక్తులను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తున్న సంస్థలకు ఎట్టి పరిస్థితుల్లోనూ విరాళం ఇవ్వవద్దని టీటీడీ ఛైర్మన్ బీ.ఆర్.నాయుడు విజ్ఞప్తి చేశారు. గ్లోబల్ హిందు హెరిటేజ్ ఫౌండేషన్,షేవ్ టెంపుల్స్ డాట్ ఆర్గనైజేషన్ పేర్లతో వ్యవహరిస్తున్న కొందరు తప్పుడు ప్రచారం చేస్తూ మోసపూరిత చర్యలతో విరాళాలు సేకరించేందుకు భక్తులను తప్పుదారి పట్టిస్తున్నారని ఆరోపించారు.నవంబర్ 29న తిరుమల, తిరుపతి, తిరుచానూరు ప్రాంతాలను పుణ్యక్షేత్రాలుగా ప్రకటించేందుకు కార్యక్రమం నిర్వహిస్తున్నారని ఆరోపించారు. అనుమానాస్పద సంస్థలకు విరాళాలు ఇవ్వకుండా, వారి వలలో పడకుండా భక్తులు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.

# కల్తీ నెయ్యి కేసులో వైవి విచారణ

హైదరాబాద్, **నవంబర్ 20ఆంధ్ర ప్రగతి**

: టీటీడీ కల్తీ నెయ్యి కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో వైఎస్సార్ సిపి పార్టీ నేత వైవి సుబ్బారెడ్డిని సిట్ బృందం గురువారం విచారించింది. జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 10లోని ఆయన నివాసానికి సిట్ అధికారుల బృందం చేరుకుని టీటీడీ కల్తీ నెయ్యి కేసులో ఆయన ఇంట్లోనే విచారిస్తోంది. ఇప్పటికే ఈ కేసులో వైవీ సుబ్బారెడ్డి పీఏ చిన్న అప్పన్నతో పాటు టీటీడీ మాజీ ఈవోతో పాటు పలువురు అధికారులను సిట్ విచారించింది. వారు చెప్పిన సమాచారం మేరకు సిట్ వైవీ సుబ్బారెడ్డిని విచారిస్తోంది. సిట్ అధికారులు పలువురి స్టేట్మెంట్స్ తో పాటు పలు డాక్యుమెంట్స్ తీసుకొచ్చారు. వాటిని ముందుంచి వైవీ సుబ్బారెడ్డిని విచారించారు.



# కె టి ఆర్ పై విచారణకు గవర్నర్ అనుమతి

(మొదటి పేజీ తరువాయి)

గవర్నర్ అనుమతితో ఏసీబీ త్వరలోనే కేటీఆర్‌పై చార్జ్‌షీట్ దాఖలు చేయనుందని సమాచారం. ప్రభుత్వం ఈ విషయంలో లేఖ రాయడంతో ఫార్ములా ఈ-కార్ రేసింగ్ కేసులో మాజీ మంత్రి కేటీఆర్‌ను ఏసీబీ విచారించేందుకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అనుమతించారు. ఈ కేసులో ఇప్పటికే పలుమార్లు కేటీఆర్ ఏసీబీ విచారణకు హాజరయ్యారు. ఫార్ములా ఈ-కార్ రేసింగ్‌లో రూ.54.88 కోట్ల నిధుల దుర్వినియోగం జరిగినట్లు ఆరోపణలున్నాయి. ఈక్రమంలో కేటీఆర్ ప్రాసిక్యూషన్‌కు గవర్నర్ అనుమతి కోరుతూ గతంలో ఏసీబీ లేఖ రాసింది. ఆయన పాత్రపై సాక్ష్యాలు ఉన్నాయంటూ అందులో పేర్కొంది. ఈక్రమంలో తాజాగా ఏసీబీ అధికారులకు అనుమతి ఇస్తూ గవర్నర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఫార్ములా ఈ-కార్ రేసింగ్ కేసులో త్వరలోనే ఏసీబీ ఛార్జ్‌షీట్ దాఖలు చేయనుంది. ఈ కేసులో కేటీఆర్‌ను ఏ-1 గా, సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ ను ఏ-2గా ఏసీబీ పేర్కొంది. ఇప్పటికే కేటీఆర్ ఈ కేసు విషయంలో ఏసీబీ విచారణకు నాలుగు సార్లు హాజరయ్యారు. ఈ కేసులో ఏ-2గా ఉన్న ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ విషయంలో తదుపరి చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులు ఇప్పటికే కేంద్రంలోని డీఓపీటీకు లేఖ రాశారు. గవర్నర్ అనుమతి నేపథ్యంలో, చార్జ్‌షీట్ దాఖలుకు ముందు ఏసీబీ అధికారులు మరోసారి కేటీఆర్‌ను లేదా ఇతర కీలక వ్యక్తులను విచారించే అవకాశం ఉంది. ఈ కేసుపై గవర్నర్ అనుమతి లభించడంతో, రాజకీయ వర్గాలలో, పరిపాలనా వర్గాలలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఏసీబీ త్వరలో దాఖలు చేయబోయే చార్జ్‌షీట్‌తో ఈ కేసు విచారణ కీలక మలుపు తిరగనుంది. ఫార్ములా ఈ-కారు రేసులో క్విడ్ ప్రోకో జరిగినట్టు ఏసీబీ నివేదిక ఇచ్చిన విషయం తెలిసిందే. రూ.54.88 కోట్ల నిధులు దారి మళ్లింపుపై ఆరోపణలు చేసింది. ఇక, 2024లో ఫార్ములా ఈ-కారు కేసులో ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. కార్ రేస్ వ్యవహారంలో 2024 డిసెంబర్ నెలలో ఏసీబీ కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. మాజీ మంత్రి కేటీఆర్‌ను ఏ1గా ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. కేసు విచారణలో భాగంగా ఇప్పటికే కేటీఆర్‌ను రెండు సార్లు, ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్‌ను 3 సార్లు ఏసీబీ అధికారులు విచారించారు. తాజాగా ప్రభుత్వానికి నివేదికను సమర్పించారు. కేసుకు సంబంధించిన నివేదికను అవినీతి నిరోధక శాఖ( ఏసీబీ) అధికారులు మంగళవారం తెలంగాణ ప్రభుత్వానికి అందించారు. ప్రాసిక్యూషన్ అనుమతి కోరుతూ ఏసీబీ అధికారులు ఈ నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి పంపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేటీఆర్ మున్సిపల్ శాఖ మంత్రిగా పనిచేశారు. ఈ నేపథ్యంలో కేటీఆర్‌ను ఈ కేసులో ఏ1గా పేర్కొంటూ ఏసీబీ కేసు నమోదు చేసింది. ఫార్ములా- ఈ కార్ రేసు నిర్వహణ కోసం యూకేకు చెందిన ఫార్ములా-ఈ ఆపరేషన్స్, ఏస్ నెక్ట్స్‌జెన్ ప్రైవేట్ లిమిటెడ్, తెలంగాణ పురపాలకశాఖ 2022 అక్టోబరు 25న ఒప్పందం చేసుకున్నాయి. ఈ ఒప్పందం ప్రకారం కార్ రేస్ నిర్వహణకు అయ్యే ఖర్చును స్పాన్సర్‌గా ఉన్న ఏస్ నెక్ట్స్ జెన్ ప్రైవేట్ లిమిటెడ్ భరించాలి. అలాగే కార్ రేసు నిర్వహణకు వీలుగా తెలంగాణ పురపాలక శాఖ ట్రాక్‌ను ఏర్పాటు చేయాలి. అందులో భాగంగా 2023 ఫిబ్రవరి 11 జరిగిన రేస్ కోసం తెలంగాణ పురపాలక శాఖ తరుపున హెచ్‌ఎండీఏ రూ.12 కోట్లు ఖర్చు చేసింది. రేసు నిర్వహణ ఖర్చును స్పాన్సర్‌గా ఉన్న ఏస్ నెక్ట్స్ జెన్ భరించింది.

# దేశమంతా సన్నబియ్యం ఇవ్వండి

### కేంద్రమంత్రికి సీఎం రేవంత్‌రెడ్డి సలహా

హైదరాబాద్ **నవంబర్ 20ఆంధ్ర ప్రగతి**తెలంగాణలో అమలు చేస్తున్న సన్న బియ్యం పంపిణీ పథకం విజయవంతమైందనీ, దీన్ని దేశమంతా విస్తరింపచేయాలని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి కేంద్రమంత్రి ప్రహ్లాద్‌జోషికి సూచించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో రేషన్ షాపుల ద్వారా పేదలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామనీ, దీనివల్ల పీడీఎస్ బియ్యం రీ సైక్లింగ్ తగ్గి, బహిరంగ మార్కెట్లో ధరలు స్థిరపడ్డాయని వివరించారు. ప్రజలు తినే బియ్యాన్ని పంపిణీ చేయటంతో ఈ పథకం ఆశించిన లక్ష్యం నెరవేరిందని చెప్పారు. దీనిపై కేంద్రంమంత్రి ప్రహ్లాద్‌జోషీ స్పందిస్తూ కేంద్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీపై పూర్తిస్థాయి అధ్యయనం చేసి దేశవ్యాప్తంగా ఈ పథకాన్ని అమల్లోకి తెచ్చేలా నిర్ణయం తీసుకుటుందని హామీ ఇచ్చారు. గురువారం హైదరాబాద్‌కు వచ్చిన కేంద్ర ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి ప్రహ్లాద్‌జోషితో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ అయ్యారు. ఆయనతో పాటు మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే రామకృష్ణారావు, సీఎం ముఖ్య



కార్యదర్శి శేషాద్రి, పౌరసరఫరాల శాఖ ముఖ్య కార్యదర్శి స్టీఫెన్ రవీంద్ర తదితరులు ఉన్నారు.

ఈ సందర్భంగా రాష్ట్రానికి తగిన సహాయ సహకారాలు అందించాలంటూ సీఎం పలు అంశాలను కేంద్రమంత్రి వద్ద ప్రస్తావించారు. 2024-25 రబీ సీజన్‌కు సంబంధించి అదనంగా 10 లక్షల మెట్రిక్ టన్నుల బాయిల్డ్ రైస్ కోటా పెంచాలని కోరారు. పీడీఎస్ కింద సరఫరా చేసిన లెవీ రైస్‌కు సంబంధించిన రూ.1,468 కోట్ల సబ్సిడీ విడుదల చేయాలన్నారు. ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్నయోజన (పీఎంజీకేఏవై) అయిదో దశకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న రూ.343.27 కోట్ల సబ్సిడీని కూడా విడుదల చేయాలని కోరారు. 2024-25 ఖరీఫ్ కస్టమ్ మిల్లింగ్ రైస్ వ్యవధి పొడిగించాలనీ, ఎఫ్‌సీఐ గోదాముల్లో నిల్వ ఇబ్బందులను అధిగమించేందుకు అదనపు బాయిల్డ్ రైస్ ర్యాక్‌లు కేటాయించాలని, రాష్ట్రంలో 15 లక్షల మెట్రిక్ టన్నుల గోదాముల నిల్వ సామర్థ్యం పెంచుకునేందుకు కేంద్ర ప్రభుత్వం సహాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

2025-26 ఖరీఫ్‌లో అత్యధికంగా 148 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వచ్చిందని, ధాన్యం కొనుగోలు లక్ష్యాన్ని 80 లక్షల మెట్రిక్ టన్నులకు పెంచాలని కోరారు. ఈ డిమాండ్లన్నింటిపై కేంద్రమంత్రి ప్రహ్లాద్‌జోషీ సానుకూలంగా స్పందించారు. త్వరలో వీటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా బాయిల్డ్ రైస్ అవసరం తగ్గిందనీ, అందువల్ల మిల్లింగ్‌కు అనువైన ముడి బియ్యం రకాల సాగును ప్రోత్సహించాలని సూచించారు. రాష్ట్రంలో మిగులు ధాన్యం నిల్వలను సమర్థంగా నిర్వహించేందుకు ఎగుమతి అవకాశాలను పరిశీలించుకోవాలని సూచించారు.

# నిఖత్ పసిడి పంచ్



(మొదటి పేజీ తరువాయి)

అరుంధతి చౌధరి (70 కి), నూపుర్ షెరాన్ (80o కి)తోపాటు సచిన్ (60 కి), హితేష్ (70 కి) పసిడి కాంతులీనారు. మొత్తంగా భారత్ (9 బంగారు, 6 రజత, 5 కాంస్య) 20 పతకాలు సాధించింది. గురువారం జరిగిన ఫైనల్లో నిఖత్ 5-0తో గువా యి గ్జువాన్ (చైనీస్ తైపీ)ని మట్టికరిపించింది. పారిస్ ఒలింపిక్స్ రౌండ్-16లో ఓటమి తర్వాత వరల్డ్ చాంపియన్ నిఖత్ తనను తాను సరికొత్తగా ఆవిష్కరించుకుంది. వేగంగా కదులుతూనే పవర్ పంచ్‌లతో ప్రత్యర్థిని ఉక్కిరిబిక్కిరి చేసింది. ప్రతి రౌండ్‌లోనూ సాంకేతికంగా మెరుగైన ప్రదర్శన కనబర్చింది. ఈ పోటీల్లో నిఖత్ ఆడింది 2 బౌట్లు మాత్రమే. బై లభించడంతో ఆమె నేరుగా సెమీసలో తలపడింది. ఇక మీనాక్షి 5-0 తో ఆసియా చాంపియన్ ఫర్జోనా ఫొటిలోవా (ఉజ్బెకిస్థాన్)పై, అరుంధతి 5-0తో జొకిరోవా (ఉజ్బెకిస్థాన్)పై, ప్రీతి 5-0తో సిరిన్ చర్రా బి (ఇటలీ)పై, నూపుర్ 3-2తో సోతిమ్‌బయేవా (ఉజ్బెకిస్థాన్)పై, వరల్డ్ చాంపియన్ జాస్మిన్ 4-1తో పారిస్ ఒలింపిక్స్ పతక విజేత ఉ షి (చైనీస్ తైపీ)పై, పర్వీన్ 3-2తో అయాక తగుచి (జపాన్)పై గెలిచి స్వర్ణాలు నెగ్గారు. అయితే, 80 కిలోల విభాగంలో కజ్మర్స్కా (పోలెండ్) చేతిలో ఓడిన పూజారాణి రజతానికే పరిమితమైంది. పురుషుల విభాగం ఫైనల్లో సచిన్ 5-0తో సీట్‌బెక్ (కిర్గిస్థాన్)పై, హితేష్ 3-2తో నూర్‌బెక్ (కజకిస్థాన్)పై నెగ్గి స్వర్ణాలు సాధించారు. జాదూమణి (50 కి), పవన్ బర్త్వాల్ (55 కి), అవినాష్ (65 కి), అంకుష్ (80), నరేందర్ (90o కి) తుది పోరులో ఓడి రజతాలు దక్కించుకొన్నారు.

ప్రతి ఒక్కరికీ పతకం: భారత్‌నుంచి మహిళలు, పురుషుల విభాగాల్లో పదేసి మంది చొప్పున 20 మంది దిగారు. వీరిలో ప్రతిఒక్కరూ పతకం సాధించారు. మహిళలకు 7 స్వర్ణాలు, 1 రజతం, 2 కాంస్యాలు లభించాయి. పురుషులు 2స్వర్ణాలు, 5 రజతాలు, 3 కాంస్యాలు కైవసం చేసుకున్నారు.

**టాప్ బాక్సర్లు దూరం..**

అగ్రశ్రేణి బాక్సర్లు చాలా మంది ఈ ఈవెంట్‌కు దూరం కావడంతో టోర్నీ కళతప్పింది. బాక్సింగ్ పవర్‌హౌస్‌లైన కజకిస్థాన్, ఉజ్బెకిస్థాన్‌లు తృతీయ శ్రేణి జట్లను బరిలోకి దించడంతో మనోళ్లకు పెద్దగా పోటీ ఎదురుకాలేదు.

# దాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

### తుపాను హెచ్చరికల నేపథ్యం -తాడేపల్లి మండలంలో ధాన్యం సేకరణపై ఆరా

### క్షేత్రస్థాయిలో పర్యటించిన రైతులతో చర్చించిన నాదెండ్ల

గుంటూరు, **నవంబర్ 20ఆంధ్ర ప్రగతి**

తుపాను హెచ్చరికల నేపథ్యంలో ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని పౌర సరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అధికారులను ఆదేశించారు. కొనుగోళ్లలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. రాష్ట్రంలో 3వేల ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని, 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తామని వివరించారు. ధాన్యం అమ్మిన కేవలం 4 గంటల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నట్లు మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం చిర్రావూరు, పాతూరులో ధాన్యం
కొనుగోలు కేంద్రాలను మంత్రి పరిశీలించారు. 17శాతం లోపే తేమ ఉండాలనేది కేంద్రం పెట్టిన నిబంధన అని... దాన్ని మాత్రమే అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. మిల్లర్లు అక్రమాలకు పాల్పడితే అనుమతులు రద్దు చేస్తామని హెచ్చరించారు. రైతుల వద్ద నుండి ప్రతి ధాన్యం బస్తా కొనుగోలు చేస్తామని, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు.రైతులను వివరాల అడిగి తెలుసుకున్నారు. ముందుగా ప్రాతూరు గ్రామంలోని వంగవీటి మోహనరంగా విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం చిర్రావూరు గ్రామంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో రైతుల పడ్డ ఇబ్బందులను తెలుసుకొని, రాష్ట్రవ్యాప్తంగా నాలుగువేల



రైతు సహాయ కేంద్రాలు ను కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ధాన్యం కొనుగోలు చేయడమే కాక, రైతుల ఖాతాల్లో మూడు గంటల్లోనే నగదు జమ చేస్తున్నామన్నారు. 4 వేల కోట్లు దాన్యం కొనుగోలుకు సిద్ధంగా ఉందన్నారు. 17 శాతం నుండి 24 శాతం వరకు రైతుల వద్ద కొనుగోలు చేసిన ధాన్యాన్ని తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వానికి వినతి చేస్తామన్నారు. రైతుకు మద్దతు ధర ఇచ్చేందుకు ప్రభుత్వ సూచనల మేరకు ముందుకు వెళ్తామని, కూటమి ప్రభుత్వం రైతుల పక్షం ఉంటుందని ఆయన తెలిపారు. 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి, బస్తా 1792 రూపాయలకు కొనుగోలు చేయనున్నామన్నారు. 20369, 20389 రకం దాన్యం రైతుల నుండి కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సిన్హా, సివిల్ సప్లై ఎండి తులసి, తాడేపల్లి తహసిల్దార్ డి సీతారామయ్య, జనసేన రాష్ట్ర నాయకులు చిల్లపల్లి శ్రీనివాసరావు, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ నిధులతో జరిగే పనుల్లో
# నాణ్యత లోపించితే కఠిన చర్యలు.

### నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా నవంబర్ 20:** కేంద్ర ప్రభుత్వ నిధులతో జరుగుతున్న పనుల్లో నాణ్యత లోపించిన, పర్యవేక్షణ కరువైన సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని, నాణ్యత లోపంగా పనులు చేసే కాంట్రాక్టును కూడా బ్లాక్ లిస్టులో ఉంచుతామని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, నంద్యాల జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ (దిశా) కమిటీ అధ్యక్షురాలు డాక్టర్ బైరెడ్డి శబరి హెచ్చరించారు. గురువారం నంద్యాల జిల్లా కలెక్టరేట్ లోని సెంటినరీ హాలులో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అధ్యక్షతన, నంద్యాల జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పర్యవేక్షణలో నంద్యాల దిశా కమిటీ (జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ) సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్ర అభివృద్ధికి నిధులు రాబట్టేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంత శ్రామిస్తున్నారో ఎంపీలుగా మాకు తెలుస్తోంది. అన్ని శాఖల అధికారులు వీటిని గమనించి మన నంద్యాల జిల్లాకు కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన నిధులు దుర్వినియోగం కాకుండా, నిరంతర పనుల పర్యవేక్షణ, నాణ్యతప్రమాణాలు పాటిస్తూ, సకాలంలో పనులు కూడా పూర్తి చేయాలని ఆదేశించారు. మనకు కేంద్రం ఇచ్చిన నిధులు సకాలంలో ఖర్చు చేస్తే ఇంకా ఎక్కువ నిధులు వచ్చేందుకు అవకాశం ఉందని ఇది అధికారులు గుర్తించి పనులు చేయాలని ఆమె కోరారు. అన్ని శాఖల అధికారుల మధ్య సమన్వయం ఎంతో అవసరం అన్నారు. దిశా సమావేశంకు జాతీయ రహదారుల అధికారులు రాకపోవడం పట్ల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఎక్కువ ఫిర్యాదులు ఆ రెండు శాఖల నుంచే వస్తున్నాయని జిల్లా కలెక్టర్ ద్వారా త్వరలో ఆర్ అండ్ బి, జాతీయ రహదారుల అధికారులతో ఈ నెలాఖర్ లోనే సమావేశం ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ను ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు. 82 కేంద్ర ప్రభుత్వ పథకాలపై దిశా సమావేశంలో సమీక్షా నిర్వహించినట్లు ఆమె వివరించారు. నంద్యాల జిల్లా సమగ్రాభివృద్ధికి అన్ని శాఖల, అధికారుల సహకారం ఎంతో అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూలు ఉమ్మడి జిల్లా పరిషత్ ఛైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి , డిప్యూటీ సి ఈ ఓ సుబ్బారెడ్డి, జిల్లా పరిషత్ సీఈఓ నాసరరెడ్డి, రాష్ట్రస్థాయి దిశా కమిటీ మెంబర్ లు నూకల సుస్మిత, పవన్ కుమార్, రాజశేఖర్ రెడ్డి, యల్లాల బాబు, నంద్యాల జిల్లాస్థాయి దిశా కమిటీ మెంబర్ లు డాక్టర్ పి. బాబన్, డాక్టర్ కాకరవాడ చిన్న వెంకటస్వామి, డిఆర్ఓ రామునాయక్, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ నిధులతో నంద్యాల పోలీస్ శాఖకు బొలెరో నియో వాహనం.

### శాంతిభద్రతల నిర్వహణ, పోలీసుశాఖ బలోపేతం కోసం అప్పగింత. -నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి





**ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 20:** శాంతిభద్రతల నిర్వహణ, నేర నియంత్రణ కోసం, నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షొరాణ్ కు ఒక బొలెరో నియో వాహనాన్ని తన ఎంపీ నిధులతో అందజేయడం జరిగిందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. గురువారం నంద్యాల జిల్లా కార్యాలయంలో అనంతరం పార్లమెంట్ సభ్యులు బైరెడ్డి శబరి లాంచనప్రాయంగా జెండా ఊపి బొలెరో నియో వాహనంను ప్రారంభించారు. తదనంతరం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, నంద్యాల జిల్లా ఎస్ పి సునీల్ షోహణ్ లు మాట్లాడుతూ అత్యవసర సమయాల్లో, పోలీసు అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని బాధితులకు సహాయం అందించడానికి ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుందని, ప్రజా భద్రతను మెరుగుపరచడానికి, పోలీసు శాఖను బలోపేతం చేయడానికి ఈ వాహనాన్ని అప్పగించామన్నారు. ఈ వాహనం ప్రత్యేకంగా పెట్రోలింగ్, చిన్న పిల్లలు, మహిళల భద్రత, అత్యవసర కాల్ల కోసం ఏర్పాటు చేయబడిందనీ. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహిళలు, పిల్లల భద్రత కోసం ప్రత్యేకంగా శక్తి యాప్ సేవలను రూపొందించిందనీ, అంటే పాఠశాలలు, కళాశాలలలో పెట్రోలింగ్, ఈవ్-టీచింగ్, లైంగిక వేధింపులు, బలవంతపు బాల్య వివాహం, గృహ హింస బెదిరింపులు తదితరవాటిని, ఈ వాహనాన్ని పోలీసు అధికారులు సంఘటన స్థలానికి వెంటనే చేరుకుని బాధితులకు సహాయం చేయడానికి ఉపయోగిస్తారన్నారు.

## ఇమాముల సంఘం అధ్యక్షుడిగా అంజద్ భాష సిద్ధికి సేవలు ప్రశంసనీయం





**ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 20:** నంద్యాల జిల్లాలో ఇమాముల సంఘం అధ్యక్షులుగా మైనార్టీ ప్రజల కోసం విశేష సేవలు అందిస్తున్న అంజద్ భాష సిద్ధికి సేవలు ప్రశంసనీయంఅని జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి ఎన్ ఎం డి ఫిరోజ్ పేర్కొన్నారు.

నంద్యాల సాయిబాబా నగర్ కుబ్రా మసీదులో నంద్యాల జిల్లా సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర అత్యున్నత డాక్టర్ అబ్దుల్ హక్కు అవార్డు పొందిన ఇమాముల సంఘం అధ్యక్షులు అంజద్ భాషా కు సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిడిపి జిల్లా కార్యదర్శిఎన్ ఎం డి ఫిరోజ్ రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ మనియర్ ఖలీల్ ఇమాముల సంఘం నాయకులు మౌలానా మహబూబ్ బాషా ముఫ్తీ రఫీ సాహెబ్ హాఫిజ్ అబ్దుల్ హది అబ్దుల్ సలాం అబ్దుల్ రౌఫ్ఖాజా మియా మౌలానా ఇబ్రహీం మౌలానా ఇమ్రాన్ మౌలానా ఫిదా హుస్సేన్ హాఫిజ్ అబ్దుల్ రెహమాన్హాఫిజ్ మన్సూర్ హాఫిజ్ రజాక్ నీటి సంఘం ఛైర్మన్ ఇలియాస్ సాహెబ్ ఉర్దూ కళాశాల ప్రిన్సిపల్ కరిముల్లా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ రాష్ట్ర అత్యున్నత డాక్టర్ అబ్దుల్ హక్ అవార్డు పొందిన అంజద్ భాషా సిద్ధికి మైనారిటీల సంక్షేమం కోసం అందిస్తున్న సేవలను కొనియాడారు అదేవిధంగా 38 సంవత్సరాలుగా ఖలీల్ సిద్ధికి హై స్కూల్ నందు ఉర్దూ టీచర్గా విధులు నిర్వహిస్తూ ఉర్దూ భాషలో 100% ఫలితాలు సాధించడం జరిగిందన్నారు. అదేవిధంగా జిల్లాలో మైనార్టీల అభ్యున్నతికి తన వంతు కృషి చేస్తూ ఇమాముల సంఘానికి పేరు తీసుకురావడం జరిగిందన్నారు. ఇలాంటి అవార్డులు ఆయన మరెన్నో సాధించాలని కోరారు అవార్డు గ్రహీత అంజాద్ భాషా మాట్లాడుతూ రాష్ట్ర అత్యున్నత ఉపాధ్యాయ అవార్డు అందించిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు

అవార్డు ద్వారా తనపై ఇంకా బాధ్యత పెరిగిందని అన్నారు కార్యక్రమం నందు పెద్ద సంఖ్యల ఇమామూల సంఘం నాయకుడుమామూల సంఘం నాయకలు పాల్గొన్నారు.

## జాయింట్ అకౌంట్ మార్పు చేస్తా..
# ఎవరికీ చెప్పుకుంటావో చెప్పుకో..!

**-కేసి కెనాల్ డి.ఈ రవి కుమార్.**

**డబ్ల్యు 13 నీటి సంఘం మాజీ ప్రెసిడెంట్ పేరుతో అకౌంట్ మార్పుకు శ్రీకారం.**

**9,42,787 రూపాయల చెక్కును మాజీ నీటి సంఘం ప్రెసిడెంట్ కు కట్టబెట్టాలని పన్నాగం.**

**ప్రస్తుత నీటి సంఘం ఛైర్మన్ కు, నీకు చెక్ పవర్ లేదు అంటున్న డి.ఈ రవి కుమార్**

**వైసీపీ నాయకులకు కొమ్ముకాస్తున్న కేసి కెనాల్ డిఈ రవికుమార్. పంట రామ చంద్ర రెడ్డి.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 20:** కేసీ కెనాల్ డీఈ వింత ప్రవర్తన వెలుగులోకి వచ్చింది. కలెక్టర్ కార్యాలయంలో గురువారం నీటి సంఘం ప్రెసిడెంట్ పంట రామచంద్రారెడ్డి విలేకరులతో మాట్లాడుతూ 2018 19 లో నేను, సి.వి రమణయ్య, అయ్యపు రెడ్డి ముగ్గురు కలిసి నీరు చెట్టు వర్కులు చేయడం జరిగింది. అయితే ఆ వర్కులలో 20 లక్షల 42 వేల రూపాయలు నాకు రావలసిన అమౌంట్ ఉంది. ముగ్గురం కలిసి డబ్ల్యు 13 ప్రెసిడెంట్ పేరు మీద వర్కులు చేయగా 20 లక్షల 42 వేల రూపాయలు నాకు రావలసిన అమౌంటు నీటి సంఘం ప్రెసిడెంట్ మరియు డి ఈ జాయింట్ అకౌంట్ పేరు మీద అకౌంట్లో వేయడం జరిగింది. అయితే ప్రస్తుత డబ్ల్యూ 13 నీటి సంఘం ప్రెసిడెంట్ పంట రామచంద్రారెడ్డి అయినందున జాయింట్ అకౌంట్ ప్రెసిడెంట్ పంట రామచంద్రారెడ్డి, డిఈ రవికుమార్ పేరు మీద యాక్సిస్ బ్యాంకులో నాలుగు నెలల క్రితం అకౌంట్ తెరవడం జరిగింది అయితే ప్రస్తుతం పాత వర్కులు చేసిన అమౌంటు తొమ్మిది లక్షల 42 వేల 787 రూపాయలు చెక్కు వచ్చినది. ఇందులోనే తిరకాసు ఉన్నది. కేసి కెనాల్ డి ఈ చెక్కు మీద రాజకీయం చేశాడు. ఈ రాజకీయం ఏమనగా ఈ తొమ్మిది లక్షల 42 వేల 787 రూపాయలు చెక్కును ప్రస్తుత నీటి సంఘం ప్రెసిడెంట్ రామచంద్రారెడ్డికి తెలియకుండా పాత ప్రెసిడెంట్ అయినటువంటి వెంకటరమణారెడ్డి పేరు మీద బ్యాంకులో చెక్కును వేయడానికి పన్నాగం పన్నాడు. ఈ విషయం రామచంద్రారెడ్డి తెలుసుకొని గురువారం యాక్సిస్ బ్యాంకు వాళ్లను సంప్రదించి ఎటువంటి అనుమతి లేకుండా చెక్ పవర్ ను ఏ విధంగా మార్పు చేస్తారని అడగగా డి ఈ రవికుమార్ మాకు లెటర్ ఇవ్వడం జరిగింది అని తెలపడం జరిగింది. డిఈ రవికుమార్ దగ్గరకి వెళ్ళి చెక్ పవర్ ను ఎటువంటి అధికారిక ఉత్తర్వులు లేకుండా ఏ విధంగా మారుస్తారు అని అడగగా నా ఇష్టం నేను మారుస్తాను నాకు అధికారం ఉంది ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో అని తీవ్ర బరితెగింపు మాటలు మాట్లాడాడనీ విలేకరులకు రామచంద్రారెడ్డి తెలిపారు. అనంతరం మీటింగ్ హాలులో ఉన్న ఎంపీ బైరెడ్డి శబరి కలెక్టర్ రాజకుమారి గనియ వారి దృష్టికి తీసుకువెళ్లి రవికుమార్ ఉదంతంపై మొత్తం విషయం మీద ఫిర్యాదు చెయ్యగా ఈ ఈ ప్రతాప్ ను పిలిచి డిఈ రవికుమార్ పంట రామచంద్రారెడ్డి చెక్ పవర్ ని ఏ విధంగా మారుస్తారని ఈ విషయంపై విచారణ చేయాలని ఈ మొత్తం విషయంపై రవికుమార్ ను విచారణ చేయాలని తెలిపారన్నారు. అనంతరం ఎంపీ శబరి మాట్లాడుతూ కొంతమంది ఉద్యోగులు ఇంకా వైసీపీ అధికారంలో ఉన్నట్లు భావిస్తున్నారని వైసీపీ నాయకులకు ఊడిగం చేస్తున్నారని దుయ్యబట్టారు. ఈ విషయంలో డి ఈ వాటా ఎంత ఉందో తెలపాలని పంట రామచంద్ర రెడ్డి వాపోయారు ఈ కార్యక్రమంలో పంట రామచంద్రారెడ్డి, పంట వంశీధర్ రెడ్డి, పంట మద్దిలేటి రెడ్డి, కరిమద్దెల టిడిపి నాయకులు ఈశ్వర్ రెడ్డి, తిరుపాడు టిడిపి నాయకులు యుగంధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


## అనర్హులకు ఇచ్చిన అవార్డులపై
# త్వరితగతిన రిపోర్టు ఇవ్వాలి

**- బహుజన టీచర్స్ ఫెడరేషన్.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 20:**ఇటీవల నంద్యాల జిల్లాలో సెప్టెంబర్ 05 తేదిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని ఇచ్చే ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులలో కొంతమంది అనర్హులకు అవార్డులు ఇచ్చారని, వారిపై విచారించి అవార్డులు వెనక్కు తీసుకోవాలని కలెక్టర్, డీఈఓ లకు బహుజన టీచర్స్ ఫెడరేషన్ వ్యవస్థాపక జిల్లా అధ్యక్షులు కె సతీష్ కుమార్ పిర్యాదు చేసినట్లు తెలిపారు. అవార్డుల అవకతవకలకు పాల్పడిన వారిపై విచారించి నివేదిక సమర్పించాలని నంద్యాల డీఈఓ జనార్ధన్ రెడ్డి నంద్యాల ఉప విద్యాశాఖ అధికారి శంకర్ ప్రసాద్ ను విచారణాధికారిగా నియమించినట్లు తెలిపారు. అందులో భాగంగా అనర్హులకు ఇచ్చిన అవార్డులపై త్వరితగతిన విచారించి నివేదిక ఇవ్వాలని విజ్ఞాపన చేస్తూ నేడు విచారణాధికారి శంకర్ ప్రసాద్ ను కలిసి వినతిపత్రం సమర్పించినట్లు సతీష్ కుమార్ తెలిపారు.

# సహకార వారోత్సవాలు విజయవంతం.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 20:** సహకార వారోత్సవాల లో భాగంగా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ నవంబర్ 14 నుంచి 20 వరకు వారం పాటు సహకార వారోత్సవాలు జరిగాయి. అందులో భాగంగా ప్రతిరోజు ఒక కాన్సెప్ట్ తో మరియు వారోత్సవాలు జరిగాయి. ఈరోజు 20వ తేదీన చివరి దినంగా మార్క్ఫెడ్ ఆధ్వర్యంలో జిల్లా సహకార అధికారి హరినాథ్ రెడ్డి వారి సారథ్యంలో మరి ఇక్కడ మార్క్ఫెడ్ ప్లాంట్ ఆవరణం నందు కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యము ఇన్నోవేషన్ ఇన్ కోపరేటివ్ గ్లోబల్ బిజినెస్ మోడల్స్ ఫర్ గ్లోబల్ కాంపిటీటివ్నెస్ అనే కాన్సెప్ట్ మీద ఇవాళ ఒక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా సహకార అధికారి మరియు డివిజనల్ సహకార అధికారి మరియు డిఎం మార్క్ఫెడ్ మరియు డిస్టిక్ అగ్రికల్చర్ ఆఫీసర్ మరియు సహకార శాఖ సిబ్బంది మరియు పిఎసిఎస్ మరియు మార్క్ఫెడ్, డీసీఎంఎస్ వారి స్టాఫ్ మరియు అందరు పాల్గొనడం జరిగింది. ఇందులో మరి సహకార వ్యవస్థలో ఇన్నోవేషన్ను ఎలా సాధించాలి అనే దాని మీద చర్చ జరిగి మరి ఎన్నో విషయాలు మీద చర్చ జరిగింది మరియు నానో టెక్నాలజీని ఎలా వాడాలి అనే విషయం మీద మరి ఎక్కువ వారు మరి కోరమండల్ వారు చక్కగా వివరించారు నానో టెక్నాలజీ నానో టెక్నాలజీని ఎలా ఉపయోగించాలి మరి నానో యూరియా నానో డీఏపీని మరి పంటలను వాడి పంటలను ఎలా రక్షించుకోవాలని విషయాల మీద కూలంకషంగా మరి వివరించడం జరిగింది. మరి కోరమండల్ వారు ఎక్కువ వారు డిసిఎంఎస్ అందరూ పాల్గొని ప్రోగ్రాంను విజయవంతం చేసినారు చేసినారు.

## నూనెపల్లెలో మంత్రి ఫరూక్ చేతుల మీదుగా
## వనభోజన మహోత్సవం ప్రారంభం.







**ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 20:** నంద్యాల కార్తీక మాసం పురస్కరించుకుని నంద్యాల స్థానిక నూనెపల్లె ప్రాంతంలో పండుగ వాతావరణం నెలకొంది. ఐరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, ఆళ్లగడ్డ సునిత మరియు నాగులకట్ట ఆలయ భక్త బృందం ఆధ్వర్యంలో ఠాగూర్ స్కూల్ సమీపంలోని భీమలింగేశ్వర స్వామి ఆలయం ఆవరణలో కార్తీక వనభోజన మహోత్సవం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో జరిగింది. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్, నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ముఖ్య అతిథిలుగా హాజరయ్యారుఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ కార్తీక మాసంలో ఇలాంటి ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొనడం, భక్తుల మధ్య గడపడం ఎంతో సంతోషాన్ని ఇస్తుందని . వనభోజనాల ద్వారా ప్రకృతిలో దైవత్వాన్ని ఆస్వాదించే సంస్కృతిని కాపాడుకోవాలి," అని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్క్ఫెడ్ డైరెక్టర్ తులసి రెడ్డి, మాజీ కౌన్సిలర్ వాకా శివశంకర్ యాదవ్ , వాకా వరప్రసాద్, గుద్దేటి వెంకటేశ్వర్లు, జెపి, బ్యాంకు తిమ్మయ్య, కౌన్సిలర్ చెరుకు శ్రీదేవి, జివిఎల్ నారాయణ, దేవేందర్ రెడ్డి, మహేష్ గౌడ్, నాగకృష్ణ, రమణయ్య గౌడ్, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి.

**జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకురావాలి. -అధికారులను ఆదేశించిన నంద్యాల పార్లమెంట్ సభ్యులు, జిల్లా అభివృద్ధి, సమన్వయ పర్యవేక్షణ (దిశ) కమిటీ చైర్మన్ బైరెడ్డి శబరి.**

**కేంద్ర ప్రభుత్వ పథకాలను సకాలంలో సద్వినియోగం చేసుకొని జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలి. -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**











**ఆంధ్ర ప్రగతి నంద్యాల, నవంబర్ 20:**
వివిధ శాఖల అధికారులు కేంద్ర ప్రభుత్వ పథకాల కింద మంజూరు చేసిన పనుల్లో ఎలాంటి జాప్యానికి తావు లేకుండా సకాలంలో పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని నంద్యాల పార్లమెంట్ సభ్యులు, జిల్లా అభివృద్ధి, సమన్వయ పర్యవేక్షణ (దిశ) కమిటీ చైర్మన్ బైరెడ్డి శబరి సంబంధిత అధికారులను ఆదేశించారు.

గురువారం కలెక్టరేట్ లోని సెంటినరీ హాలులో దిశ కమిటీ చైర్మన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, జిల్లా పరిషత్ సీఈఓ నాసరరెడ్డి, డిప్యూటీ సీఈఓ సుబ్బారెడ్డి, ఎంపీపీలు, సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యురాలు బైరెడ్డి శబరి మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల కింద మంజూరు చేసిన పనులను సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. అభివృద్ధి కార్యక్రమాలకు కేటాయించిన నిధులు పూర్తిస్థాయిలో వినియోగించుకోకపోవడంతో వందల కోట్లు వెనక్కి వెళ్ళిపోవడం బాధాకరమన్నారు. కేంద్రం నుంచి విడుదలైన ప్రతి రూపాయి సక్రమంగా సద్వినియోగం చేసుకొని జిల్లా ప్రజలకు మేలు చేసేలా అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి నంద్యాల జిల్లాను రోల్ మోడల్ గా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలన్నారు. జిల్లాలోని ఏఏ శాఖలకు ఏమేమి నిధులు అవసరమో అందుకు సంబంధించిన నివేదిక తయారు చేసి తమకు పంపాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా విద్యాశాఖలో మరమ్మతులకు గురైన భవన నిర్మాణాల కొరకు మంజూరైన నిధులను వినియోగించుకోవాలన్నారు. తరగతి గదులు మరమ్మతులకు గురి కావడంతో వర్షాకాలం వచ్చినప్పుడు పిల్లలు పాఠశాలలకు రావాలంటే భయభ్రాంతులకు గురవుతున్నారని ఈ విషయాన్ని విద్యాశాఖ అధికారులు దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం ద్వారా మంజూరైన నిధులను తరగతి గదుల నిర్మాణాలకు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాలకు కేంద్ర ప్రభుత్వం వివిధ పథకాల కింద మంజూరు చేసిన 60 శాతం వాటాను పూర్తిస్థాయిలో వినియోగించుకుని రైతులకు నష్టం లేకుండా లాభం చేకూరే విధంగా పనులు చేస్తూ రైతులను ప్రోత్సహించాలన్నారు. కొన్నిచోట్ల జాతీయ రహదారులు మరమ్మతరోకు గురై వాహనదారులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ సమస్య పరిష్కరించేందుకు నేషనల్ హైవే అధికారులు తగు చర్యలు చేపట్టాలన్నారు.

జల్ జీవన్ మిషన్ పథకం ద్వారా ఇంటింటికీ కొళాయి కనెక్షన్ కార్యక్రమాన్ని పక్కాగా పకడ్బందీగా అమలు చేసి ప్రజలకు నీటి సమస్య రాకుండా చూడాలన్నారు.

**రైతుల శ్రేయస్సు కోసం భూసార పరీక్ష కేంద్రాలను పెంచాలి**

జిల్లాలో రైతుల శ్రేయస్సు కోసం రాష్ట్ర ప్రభుత్వం 10,600 సాయిల్ హెల్త్ కార్డులు ఇవ్వడం జరిగిందన్నారు. అదే విధంగా భూసాంద్రత ఎంత మేరకు ఉందో అని తెలుసుకోవడానికి ఉన్న భూసార పరీక్షలు కేంద్రాలకు సంబంధించి జిల్లాలో 56 మినీ ల్యాబ్స్, 2 స్టాటిక్ ల్యాబ్స్ ఉన్నాయని కానీ జిల్లాలో కేవలం ఒక్క భూసార పరీక్ష కేంద్రం మాత్రమే వినియోగం ఉందన్నారు. అలా కాకుండా మిగతా భూసార పరీక్ష కేంద్రాలను పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆత్మకు సంబంధించిన నగదును కూడా పూర్తి స్థాయిలో వినియోగించాలని జిల్లా వ్యవసాయ అధికారిని ఎంపి ఆదేశించారు. పశు సంవర్ధక శాఖకు సంబంధించి బ్రూసెల్లోసిస్ వాక్సినేషన్ ను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించి జిల్లాలో 5.20 లక్షల మందికి ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ కోసం ఈ-కెవైసి చేయడం జరిగిందని, కానీ కేవలం 37 వేలు మాత్రమే ఫిజికల్ కార్డ్స్ ఇవ్వడం జరిగిందని పెండింగ్ ఉన్న కార్డులు త్వరితగతిన అందజేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా విలేజ్ హెల్త్ క్లినిక్స్ కు సంబంధించి 230 విలేజ్ హెల్త్ క్లినిక్స్ బాడుగ భవనాల్లో ఉన్నాయని ముఖ్యంగా నందికొట్కూరు మండలం, కడుమూరు గ్రామంలో ఉన్న విలేజ్ హెల్త్ క్లినిక్ సరిగ్గా లేపోవడం వల్ల ఎంపి ల్యాండ్స్ క్రింద ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపడం జరిగిందన్నారు. యూపిహెచ్సిలు కొత్తగా గ్రామీణ ప్రాంతానికి 8, అర్బన్ ప్రాంతానికి 3 మంజూరు చేయడం జరిగిందని అందుకు చర్యలు తీసుకోవాలని డిఎంహెచ్ఓను ఆదేశించారు. విద్యాశాఖకు సంబంధించి ముఖ్యంగా నందికొట్కూరు, శ్రీశైలం ప్రాంతాల్లో ఉన్న పాఠశాలకు ప్రహారీ గోడలు లేవని అందుకు సంబంధించి వివరాలు అందజేయాలని సంబంధిత అధికారిని ఎంపి ఆదేశించారు. అంతేకాకుండా ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థులకు స్కాలర్షిప్ లు ప్రధాన్ మంత్రి ఉచ్ఛతర్ శిక్షా ప్రోత్సాహన్ క్రింద 80 దరఖాస్తులు మాత్రమే వచ్చాయన్నారు. త్రాగు నీటి సరఫరాకు సంబంధించి ఆర్ఓ ప్లాంట్ల మంజూరు చేయడం, కానీ కొన్ని చోట్ల బోర్, విద్యుత్ కనెక్షన్లు ఉండడం లేదని అందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారిని ఎంపి ఆదేశించారు. రహదారి పనులకు సంబంధించి నాణ్యతతో పనులు చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను దిశా కమిటీ ఛైర్మన్ ఆదేశించారు.

జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ.... కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పథకాల అమలును పటిష్టవంతంగా చేపట్టి నిర్ణీత కాల వ్యవధిలో పూర్తి చేయాలన్నారు. అలా చేయకపోవడం వల్ల కేంద్ర ప్రభుత్వ మంజూరు చేసిన నిధులు వెనక్కి పోయే అవకాశం ఉందన్నారు. జిల్లాలో రైతులు భూసార పరీక్షలు చేయించుకునే విధంగా వారికి అవగాహన కల్పించి వ్యవసాయ శాస్త్రవేత్తల సలహాలు తీసుకొని ఎలాంటి పంటలు వేసుకోవాలన్న అంశాలపై రైతులను ప్రోత్సహించాలన్నారు. భూసార పరీక్ష కేంద్రాలకు సంబంధించి నంద్యాలలో మాత్రమే పని చేయడం జరుగుతోందని, పనిచేయని వాటికి ప్రతిపాదనలను సిద్ధం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి పంపడం జరిగిందన్నారు. ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన అనేది ప్రకృతి వైపరీత్యాల వల్ల కలిగే పంట నష్టాల నుండి రైతులకు ఆర్థిక సహాయం జరుగుతోందన్నారు. జిల్లాలో దిగుబడి ఆధారిత 10 పంటలు, వాతావరణ ఆధారిత 4 పంటలు వేయడం జరుగుతోందన్నారు. రబీ, ఖరీఫ్ సీజన్ లో పంట భీమా పండించే పంటలకు తప్పనిసరిగా పంట భీమా కల్పించేలా రైతులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. అదే విధంగా జిల్లాలో ఎక్కువ శాతం కోల్డ్ స్టోరేజ్ లు ఏర్పాటు చేయడం ద్వారా రైతులు మరింత లబ్ది పొందే అవకాశం ఉంటుందన్నారు. పశు సంవర్ధక శాఖకు సంబంధించి జిల్లాలో ఇప్పటి వరకు 57,392 పాడిపశువులు రైతుల వద్ద ఉన్నాయని, వాటిని పెంచడానికి పశువులు లేని వారికి పశువులు ఇచ్చి ప్రోత్సహించామని కలెక్టర్ తెలిపారు. జలకనూరు రిజర్వాయర్ నుండి ఎటువంటి అనుమతలు లేకుండా విద్యుత్ కనెక్షన్ల ద్వారా నీటిని తీసుకుంటున్నారని అలాంటి కనెక్షన్లు ఉంటే వెంటనే తొలగించేలా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ ఎస్ఈని కలెక్టర్ ఆదేశించారు. కుందూ నది పాతవంతెన పటిష్టతకు చర్యలు తీసుకుంటున్నామని అందుకు బీటీ రోడ్డు, ఇరువైపులా రైలింగ్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. అంతేకాకుండా కొత్త వంతెన నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ పనులు చేపట్టడం జరిగిందని అందుకు సంబంధించిన నిధులు కూడా రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయడం జరిగిందన్నారు.

ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి మాట్లాడుతూ.... జిల్లా పరిషత్ ఛైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి మాట్లాడుతూ 340సి కు సంబంధించిన పనులు నాణ్యతతో జరిగేలా చూడాలన్నారు. అదే విధంగా అండర్ పాత్ నిర్మాణాలు చాలా దూరంగా వేయడం ద్వారా గ్రామస్థులు రోడ్డు దాటడానికి చాలా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. జల్ మార్గ్ వికాస్ ప్రాజెక్ట్ జిల్లాను పర్యాటకపరంగా అభివృద్ధి చేయాలని, శ్రీశైలానికి వెళ్లడానికి సింగిల్ రోడ్డు మార్గం ఉండడం వల్ల అక్కడికి చేరుకోవడానికి చాలా సమయం పడుతుందని, అలా కాకుండా జల్ మార్గ్ వికాస్ ప్రాజెక్ట్ ద్వారా సంగమేశ్వరం నుండి శ్రీశైలం వరకు బోటు మార్గం ఏర్పాటు చేయడం ద్వారా జిల్లా పర్యాటకపరంగా చాలా అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందని అందుకు తగిన చర్యలు తీసుకోవాలని దిశా కమిటీ ఛైర్మన్/నంద్యాల పార్లమెంటు సభ్యులకు, జిల్లా కలెక్టర్ కు వివరించారు.

---

## మంత్రి ఫరూక్ ను కలిసిన నంద్యాల ఐఎంఏ బృందం.

**నంద్యాల ఐఎంఏ నూతన కార్యవర్గం మంత్రిని పరిచయం చేసుకున్నారు.**

**సామాజిక సేవలు, వైద్య శిబిరాలు కొనసాగించాలని ఐఎంఏ ను కోరిన మంత్రి ఫరూక్.**




**ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 20:**
నంద్యాల ఐఎంఏ ఇటీవల నూతన కార్యవర్గం బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ ను ఆయన క్యాంపు కార్యాలయంలో నంద్యాల ఐఎంఏ నూతన కార్యవర్గం మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ నంద్యాల ఐఎంఏ లో 500 మంది వైద్యులు పట్టణంలో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారని, సామాజిక సేవలు, ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి పేదలకు సేవ చేస్తున్నారని అభినందించారు. నూతన కార్యవర్గం కూడా భవిష్యత్తులో మంచి సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ ఈ సందర్భంగా నంద్యాల ఐఎంఏ గత సంవత్సరం చేసిన కార్యక్రమాలకు రాష్ట్రంలో ఉత్తమ శాఖ పురస్కారం, ఉత్తమ మహిళా వైద్య విభాగ సామాజిక సేవా పురస్కారం తో పాటు డాక్టర్ మధుసూదనరావుకు ఉత్తమ అధ్యక్షుడు పురస్కారం ప్రకటించారని 22వ తేదీ రాజంపేటలో జరిగే రాష్ట్రస్థాయి ఐఎంఎ సదస్సులో ఈ పురస్కారాలు అందిస్తారని మంత్రికి వివరించారు.

ఐఎంఏ నాయకులు మంత్రి ఫరూక్ ను శాలువా గజమాలతో సత్కరించి ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ మధుసూదన రెడ్డి,డాక్టర్ అనిల్ కుమార్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ పనిల్ కుమార్ ,ఐఎంఏ నంద్యాల నూతన అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ శ్రీనివాసరావు, డాక్టర్ మహమ్మద్ రఫీ, మహిళా వైద్య విభాగం అధ్యక్షురాలు డాక్టర్ మాధవి , కార్యదర్శులు డాక్టర్ సునీత, డాక్టర్ శైలజ, ఐఎంఏ నంద్యాల మాజీ అధ్యక్షులు డాక్టర్ మధుసూదన రావు, నంద్యాల ఐఎంఏ అకాడమిక్ విభాగం కార్యదర్శి డాక్టర్ లలిత, మిషన్ పింక్ హెల్త్ సమన్వయకర్త డాక్టర్ ఆరిఫా భాను పాల్గొన్నారు.

---

## మంత్రి ఫరూక్ ను కలిసిన నంద్యాల టీవీ టెక్నీషియన్స్ అసోసియేషన్.

**అర్హులైన టీవీ టెక్నీషియన్స్ కు ఇంటి స్థలాల కోసం మంత్రికి వినతి.**

**సానుకూలంగా స్పందించి సహకారం అందిస్తామన్న మంత్రి ఫరూక్**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ నవంబర్ 20:**




నంద్యాల టీవీ టెక్నీషియన్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్. ఎమ్.డి. ఫరూక్ ను ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసి అర్హులైన టీవీ టెక్నీషియన్స్ కు ఇళ్లస్థలాలు కేటాయించ మని వినతిపత్రం సమర్పించారు. టీవీ టెక్నీషియన్స్ కు మెప్మా ద్వారా శిక్షణ ఇప్పించారని,టీవీ టెక్నీషియన్ లో చాలామంది పేదవారు ఉన్నారని వారికి ఇళ్ల స్థలాలు కేటాయించాలని, మెప్మా ద్వారా రుణాలు అందజేయడానికి సహకరించాలని నంద్యాల జిల్లా టీవీ టెక్నీషియన్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ, అధ్యక్షులు కన్నయ్య,నంద్యాల పట్టణ టీవీ టెక్నీషియన్స్ సంఘం అధ్యక్షులు జయపాల్ మంత్రికి వివరించారు.ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ అర్హులైన వారికి తప్పనిసరిగా ఇల్లు లేదా ఇంటి స్థలాలు కేటాయించి సహాయం చేస్తామన్నారు. తమ వినతికి సానుకూలంగా స్పందించిన మంత్రి ఫరూక్ కు అసోసియేషన్ ప్రతినిధులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నంద్యాల పట్టణ టీవీ టెక్నీషియన్ అసోసియేషన్ కార్యదర్శి వెంకట శివ యాదవ్, ఉపాధ్యక్షులు మహబూబ్ బాషా, సంయుక్త కార్యదర్శి ఎల్లా గౌడ్, కోశాధికారి వీరారెడ్డి, సహకోశాధికారి కిషోర్ కుమార్, పట్టణ సంఘం గౌరవ అధ్యక్షులు పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

---

## వాల్మీకుల ఎస్ టి పునరుద్ధరణ అంశంపై మౌనం వీడండి ముఖ్యమంత్రి గారు.!

**- ఎంవీఆర్పీఎస్.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ నవంబర్ 20:**
గత ఎన్నికలముందు ముఖ్యమంత్రి మేము అధికారంలోకి రాగానే వాల్మీకుల ఎస్టి పునరుద్ధరణ పై కేంద్రంతో మాట్లాడి పార్లమెంట్ లో ఆమోదం పొందేలా చేసి రుణం తీర్చుకుంటానని చెప్పి అధికారంలోకి వచ్చి 18 నెలలు అవుతున్నా ఎందుకు మౌనంగా ఉన్నారో ముఖ్యమంత్రి రాష్ట్రంలో ఉన్న 40 లక్షల వాల్మీకులకు సమాధానం చెప్పాలని మహర్షి వాల్మీకి రిజర్వేషన్ ప్రజా సమితి రాష్ట్ర అధ్యక్షులు బోయ పులికొండన్న ,ఎంవీఆర్పీఎస్ రాష్ట్ర న్యాయ సలహాదారులు లాయర్ బోయ సుబ్బారాయుడు,రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి జయరాంలు డిమాండ్ చేశారు.

గురువారం సాయంత్రం నంద్యాల స్థానిక వాల్మీకి కార్యాలయంలో ముఖ్యనేతల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలకుల మాటలకు,చేతలకు అసలు సంబంధం లేకుండా పోతుందని 67 సంవత్సరాలుగా అన్నీ పాలక పక్షాలు ఎన్నికల ముందు వాల్మీకులకు హామీ ఇవ్వడం అధికారం రాగానే మాట తప్పటం అలవాటుగా మారిందని,2017 లో ఇప్పుడున్న ముఖ్యమంత్రిగారు ఆనాడు అసెంబ్లీలో




తీర్మానం చేయగానే సంతోషపడ్డామని కేంద్రానికి పంపి ఆమోదం పొందేలా మాట్లాడతారని ఎదురు చూసినా ప్రయోజనం లేకుండా పోయిందని రెండు పర్యాయాలు కేంద్ర సంస్థలు సవరణల పేరుమీద రాష్ట్రానికి పంపినా కేవలం ఒకసారి మాత్రమే సవరణలు పంపారని రెండవ పర్యాయం సవరణలు చేసి పంపే విషయంలో ఆలస్యం కావటం తరువాత ప్రభుత్వం మారటం,ఆ ప్రభుత్వం కూడా వాల్మీకులకు అన్యాయం చేసిందని,సరే ఈ ప్రభుత్వం మళ్ళీ వస్తే సవరణలు చేసి కేంద్రంతో మాట్లాడి పార్లమెంటులో ఆమోదం పొందేలా చేస్తుందని శాంతియుత మార్గాలద్వారా ప్రయత్నం చేస్తున్నా అక్కడక్కడ ఎమ్మెల్యేలు, ఎంపీలు మాట్లాడుతున్నా గౌరవ ముఖ్యమంత్రి గారు మాత్రం మౌనంగా ఉంటున్నారని ఈ మౌనం వెనుక మర్మం ఏమిటో తెలియటం లేదని,ఇలానే నాన్చుతూ పోయి మళ్ళీ ఎన్నికల్లో ఎన్ని మాటలు చెప్పినా వాల్మీకులు వినే పరిస్థితి ఉండదని ప్రభుత్వం తక్షణమే వాల్మీకుల %ూ% పునరుద్దరణపై ఏదో ఒకటి తేల్చాలని,కూటమి ప్రభుత్వంలో వాల్మీకి రాజకీయ ప్రతినిధులు గౌరవ ముఖ్యమంత్రి గారితో మాట్లాడి వారిని ఒప్పిస్తారో ,నిజంగా కులబిడ్డలుగా ,40 లక్షల వాల్మీకుల ఆకాంక్ష నెరవేర్చేందుకు రాజీనామాలు సమర్పించి జాతి వైపు నిలుస్తారో తేల్చుకోవాలని ,ఇప్పటికి అటుపాలకుల,ఇటు కుల రాజకీయ ప్రతినిధుల మాటలు వింటూ 67 సంవత్సరాలు గడిచిపోయిందని,ఇంకా అదే పందా కొనసాగించడం భావ్యం కాదని ఏదో ఒకటీ తేల్చాలని కుల రాజకీయ నాయకులకు విజ్ఞప్తి చేశారు, గతంలో ఉన్నవాటిని పునరుద్ధరించేందుకు ఇన్ని సంవత్సరాలు పాలకులు నాంచటం వాల్మీకులను నమ్మించి వంచించటమేనని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు ఈ సమావేశంలో ఎంవీఆర్పీఎస్ జిల్లా యూత్ ఉపాధ్యక్షులు పరమేష్,మండల నాయకులు బాలు,పట్టణ నాయకులు ఓబులేష్, శేఖర్,మల్లికార్జున, పుల్లయ్య, కుమార్,శ్రీను,శివ, నగేష్,రవి,మధు, చిన్నహరి తదితరులు పాల్గొన్నారు.

---

## ఘనంగా 19వ వార్డు టీడీపీ ఇంచార్జి మున్నా కుమార్తె షేక్ అర్షియా జన్మదిన వేడుకలు.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 20:**



నంద్యాల 19వ వార్డు టీడీపీ ఇన్ఛార్జ్ షేక్ మహమ్మద్ రఫీ (మున్నా) కుమార్తె షేక్ అర్షియా జన్మదిన వేడుకలు నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఘనంగా నిర్వహించడం జరిగింది . ఈ వేడుకలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్, నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ హాజరయ్యారు. అనంతరం మంత్రి ఎన్ఎండి ఫరూక్, ఎన్ఎండి ఫిరోజ్... అర్షియా చేత కేక్ కట్ చేయించారు. అనంతరం వారు షేక్ అర్షియాకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ అర్షియా కు భవిష్యత్తులో మంచి విద్య, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని దేవుడిని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి స్థానిక నాయకులు, వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై అర్షియాను ఆశీర్వదించారు.

# శిరివెళ్ళలో ఘనంగా హిందూ సమ్మేళనం.

## సనాతన సంస్కృతి శోభతో విరజిమ్మిన మహాసభ.
## -శిరివెళ్ళ మండలం ఆధ్యాత్మిక ప్రకాశంతో కళకళలాడింది.

**ఆంధ్ర ప్రగతి సిరివెళ్ల నవంబర్ 20:** హిందూ ఐక్యత , సనాతన విలువలు , సంస్కృతి పరంపరలను ప్రజల మధ్య విస్తరించాలని సంకల్పంతో ఏర్పాటు చేసిన హిందూ సమ్మేళనం అత్యంత వైభవంగా , ఆధ్యాత్మిక వాతావరణంలో , అనేక భావాల ఏకతను వ్యక్తం చేస్తూ జరిగింది.
ఈ సమ్మేళనం కోసం మండలంలోని ప్రతి గ్రామం నుండి తరలివచ్చిన హిందూ బంధువులతో సభ ప్రాంగణం నిండిపోయి , హరిధ్వని ఓంకార గోవింద నామలతో నినాదాలతో పవిత్రతను సంతరించుకుంది.

**ప్రారంభంలోని సాంస్కృతిక వైభవం**

చిన్నారులు ప్రదర్శించిన కోలాటం కలుస్తాం అందరిని ముగ్దులను చేయగా సమ్మేళనం ప్రాంగణం మొత్తం శోభాయమానమైంది.
రంగురంగుల దుస్తులు , సంప్రదాయ నృత్య అడుగులు , రాగ తాళాల మేళవింపు వేదికను కళా సంస్కృతుల కేంద్రంగా మార్చాయి. చిన్నారుల ఉత్సాహం అక్కడున్న ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుని సభకు ఒక ఉత్సాహభరిత ఆరంభాన్ని ఇచ్చింది.

**వివేకానంద స్వామి చిత్రపటానికి పూలమాల జ్యోతి ప్రజ్వలన**

సభ ఆధ్యాత్మిక దిశలో నడిచేలా , స్వామి వివేకానంద స్వామి చిత్రపటానికి పూలమాల వేసి ,అనంతరం జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం నిర్వహించారు.
జ్యోతి ప్రజ్వలనతో ధర్మరక్షణ , జ్ఞానప్రాప్తి , సమాజంలో ఐక్యత అనే సంకల్పాలను ప్రతిబింబించే విధంగా సదస్సు ముందుకు సాగింది. వివేకానంద జీవన స్ఫూర్తిని స్మరించుకుంటూ , ఉత్తిష్ఠత జాగ్రత అనే ఆయన నినాదాన్ని వేదిక పునరుద్ఘాటించింది.

**ముఖ్య అతిథుల ఆధ్యాత్మిక సందేశాలు , ఉపన్యాసాలు..**

**శ్రీశ్రీశ్రీ విరజానంద స్వాముల ప్రవచనం ధర్మం మన బలం**

వేదికను శోభాయమానం చేసిన శ్రీశ్రీశ్రీ విరజానంద స్వాములు హిందూ ధర్మ గొప్పతనాన్ని , సేవా పరమార్థాన్ని , మన సంస్కృతిలోని సహన శక్తులను భావోద్వేగంగా వివరించారు.
సమాజాన్ని ఉద్ధరించుట కోసం ప్రతి హిందువు చేయాల్సిన బాధ్యతలను గుర్తుచేసి , యువత ధార్మికతను కాపాడుకోవాలని సూచించారు.








**కాదరాబాద్ డాక్టర్ ఉదయ్ శంకర్ గారి ప్రసంగం సంస్కృతి , ఆరోగ్యం , సేవలకు కలయిక**

డాక్టర్ ఉదయ శంకర్ సమాజ ఆరోగ్య పరిరక్షణ నుండి ఆధ్యాత్మిక ఆరోగ్య శక్తి వరకు అనేక అంశాలను తన ప్రసంగంలో చర్చించారు. సనాతన సంస్కృతి అనేది కేవలం పండుగల సమాహారం కాదు , అది జీవన విధానం అని , మన సంప్రదాయాలు మన మనసుకు , కుటుంబాలకు , సమాజానికి బలం ఇస్తాయని తెలిపారు.

**అధ్యక్షుడు నాగేళ్ల నాగరాజు ప్రసంగం యువతను సంస్కృతికి మరింత దగ్గరగా...**

సభాధ్యక్షుడు నాగేళ్ల నాగరాజు గారు హాజరైన వేలాది ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ... హిందూ సనాతన విలువల పరిరక్షణ , యువతను భక్తి సేవా మార్గంలో నడిపించడం , గ్రామాల్లో ధర్మచైతన్యం కలిగించడం వంటి అంశాలపై స్పష్టంగా మాట్లాడారు. ఈ ప్రసంగం సభలో ఆనందాన్ని , ఉత్తేజాన్ని నింపింది. ఆయన మాటల్లో ఉన్న పౌరాణిక ఉదాహరణలు , ఆధునిక సమస్యలకు ఆధ్యాత్మిక పరిష్కారాలు ప్రేక్షకుల్లో ప్రశంసలు అందుకున్నాయి.

**గ్రామాలన్నింటి నుండి తరలి రాగా సమ్మేళనం కిటకిటలాడింది**

శిరివెళ్ళ మండలంలోని ప్రతి గ్రామం నుండి వృద్ధులు, మహిళలు, యువత, చిన్నారులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు.
సనాతన ధర్మ పట్ల ప్రజల్లో ఉన్న భక్తి , ఐక్యత ఈ సమ్మేళనం ద్వారా బహిర్గతమైంది.
మన ధర్మం మన గర్వం అని పలుకుతూ వచ్చిన ప్రజల్లో అపారమైన ఆనందం కనిపించింది.

**సమ్మేళనం కోసం చేసిన ఏర్పాట్లు ప్రశంసనీయం...**

కమిటీ సభ్యులు సమ్మేళన విజయానికి కోసం చేసిన ఏర్పాట్లు ప్రత్యేకంగా నిలిచాయి.
వేదిక నిర్మాణం, సౌండ్ సిస్టమ్, చిన్నారుల కోసం ప్రత్యేక విభాగాలు, పౌరాణిక ప్రదర్శన ప్రాంతాలు, తాగునీరు , ఆహారం ఏర్పాటు, వాహనాల పార్కింగ్, వృద్ధులకు సహాయ బృందాలు, మొత్తం కార్యక్రమం సజావుగా, శ్రద్ధగా సాగడానికి కమిటీ సభ్యులు ముందు నుంచే ప్రతి అంశంలో శ్రమించారు.
యువత సేవా దృక్పథం కార్యక్రమానికి మరింత అందాన్ని తీసుకువచ్చింది.

**ధర్మతత్వం , భక్తి , ఐక్యతా సందేశాలతో ముగింపు..**

ఆధ్యాత్మికత నిండి సాగిన కార్యక్రమాలు , సాంస్కృతిక ప్రదర్శనలు , గురువుల ఉపన్యాసాలు , భక్తులతో నిండిన ప్రాంగణం ప్రతి ఒక్కరినీ ధర్మ మార్గంలో ముందుకు నడిపించేలా ప్రేరేపించాయి.
ప్రతి ఒక్కరి సహకారంతో , భక్తి నిబద్ధతలతో హిందూ సమ్మేళనం విజయవంతంగా ముగిసింది.
ప్రాంగణాన్ని విడిచివెళ్తున్న ప్రజల్లో కనిపించిన ఆనందం , శాంతి ముఖముద్రలు కార్యక్రమం విజయాన్ని ప్రతిబింబించాయి.

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి.

## - మంత్రి ఎన్ఎండి ఫరూక్.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 20:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ఈరోజు నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు నిర్వహించిన "ప్రజా దర్బార్" కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఈ వేదిక ద్వారా పలువురు తమ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి మంత్రివర్యులు ఫరూక్ స్వయంగా అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారంలో ఎటువంటి జాప్యం ఉండకూడదని స్పష్టం చేశారు. ఆయన తక్షణమే ఆయా సమస్యలకు సంబంధించిన శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. నంద్యాల నియోజకవర్గ ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి ప్రభుత్వం తరఫున, తెలుగుదేశం పార్టీ తరఫున నిరంతరం కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.

# యాంటిబయాటిక్స్ మాత్రలను సొంతంగా వాడరాదు.

## సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి.



పి. మహమ్మద్ రఫి,సామాజిక కార్యకర్త, డోన్.

**ఆంధ్ర ప్రగతిడోన్ నవంబర్ 20:** యాంటిబయాటిక్ మాత్రల పై ప్రజల్లో అవగాహన పెంచడం, యాంటి బయాటిక్స్ ను సక్రమంగా వినియోగించుకొనేందుకు ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమని వైద్యనిపుణుల అనుమతి లేనిది యాంటిబయాటిక్స్ మాత్రలు సొంతంగా వాడరాదని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి తెలిపారు. యాంటీ బయాటిక్స్ ను విచ్చలవిడిగా వాడడం తగ్గించాలని డబ్ల్యుహెచ్ వో నిర్ణయించింది. యాంటి బయాటిక్ లు ఎక్కువగా వాడడం వల్ల కలుగుతున్న పరిణామాలపై ప్రజల్లో అవగాహన కలిగించడమే ముఖ్య ఉద్దేశం. యాంటిబయాటిక్స్‌ని కనుక్కోవడం ప్రపంచ చరిత్రలో ఒక అద్భుతం. అవి లేని రోజుల్లో చిన్నపాటి జబ్బులు కూడా ప్రాణాంతకంగా మారేవి కానీ అవే యాంటిబయాటిక్స్‌ని ఇప్పుడు విచ్చలవిడిగా వాడటం ఆందోళన కలిగించే విషయం. అలాంటి వాడకం వల్ల శరీరంలో నానా రకాల సైడ్ ఎఫెక్ట్స్ రావడం మాట అటుంచితే, అవసరమైనప్పుడు అసలు ఏ మందులు పనిచేయని పరిస్థితి వస్తుంది. దీనినే యాంటీబయోటిక్ రెసిస్టెన్స్ అని పిలుస్తున్నారు. కాస్త విశ్రాంతి, మరికాస్త ఉపశమనంతో తగ్గిపోయే చిన్నపాటి సమస్యలకు కూడా యాంటిబయాటిక్స్‌ను వాడుతుంటారు. యాంటిబయాటిక్స్‌ను విచ్చలవిడిగా వాడటం శరీరానికి హానికరం అంటున్నారు నిపుణులు. యాంటిబయాటిక్స్ వాడకాన్ని అదుపు చేయాలని అటు ప్రభుత్వాలు, ఇటు వైద్య సంస్థలు హెచ్చరిస్తున్నాయని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి తెలిపారు. అందుకనే ఏ మందులనైనా వైద్యనిపుణుల సలహా, సూచనల ప్రకారమే వాడాలని అలా కాకుండ ఇష్టం వచ్చినట్టు వైద్యనిపుణులను సంప్రదించకుండా మాత్రలు వాడినచో భవిష్యత్తులో చిన్నపాటి రోగాలు కూడా ప్రాణాంతక సమస్యలుగా మారే ప్రమాదం ఉన్నది కావున జాగ్రత్తలు పాటించి ఆరోగ్యాలను కాపాడుకోవాలని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి తెలిపారు.

# మిట్ట కందల అంగన్వాడి చిన్నారులపై శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి కలెక్టర్ విచారణ.



**నంద్యాల నవంబర్ 20ఆంధ్ర ప్రగతి**నంద్యాల జిల్లా పాములపాడు మండలం మిట్ట కందాల గ్రామంలో బుధవారం అంగన్వాడి చిన్నారులసంఘటనపై గురువారం రాత్రి 9 గంటల సమయంలో డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి జిల్లా కలెక్టర్ రాజకుమారి విచారణ చేపట్టారు ముందు అంగన్వాడి సెంటర్ ను బాత్రూం పరిశీలించారు అనంతరం పిల్లల తల్లిదండ్రుల తో విచారణ చేశారు ఎప్పుడైనా ఇలా జరిగిందని ఆరా తీశారు అంగన్వాడి సెంటర్ లోని స్టాకు గుడ్లను పరిశీలించారు పిల్లల బరువుపై ఆరా తీశారు ఈ కార్యక్రమంలో ఆర్డిఓ నాగజ్యోతి పిడి లీలావతి తాసిల్దార్ సుభద్రమ్మ ఎంపీడీవో చంద్రశేఖర్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

# ప్రీ మెట్రిక్ హాస్టల్ భవనాలను సందర్శించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల రూరల్ నవంబర్ 20:**
నంద్యాల పట్టణ శివారులోని పులిమద్ది పోయే రోడ్డులో ఉర్దూ విద్యార్థినీ, విద్యార్థుల కోసం ప్రత్యేకంగా నిర్మిస్తున్న హాస్టల్ భవనాలను సందర్శించి, వాటి పురోగతిని సమీక్షించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ శాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్.
ప్రీ మెట్రిక్ బాయ్స్ హాస్టల్ 2.10 కోట్లు
ప్రీ మెట్రిక్ గర్ల్స్ హాస్టల్ 2.10 కోట్లు
లి పోస్టు మెట్రిక్ గర్ల్స్ హాస్టల్ 2.10 కోట్లు
హాస్టల్ ఫర్ వర్కింగ్ ఉమెన్స్ (వసతి గృహం) 2.10 కోట్లు
మొత్తం 8.40 కోట్లు నిధులు భవనాలకు కేటాయించడం జరిగిందన్నారు అనంతరం భవనాలను మంత్రి ఫరూక్ క్షుణ్ణంగా పరిశీలించారు.
ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ మైనార్టీ విద్యార్థినీ విద్యార్థులకు మరియు వృత్తిరీత్యా పనిచేసే మహిళలకు మెరుగైన వసతి సౌకర్యాలు కల్పించడం ద్వారా వారి అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. నిర్మాణంలో ఉన్న భవనాల పనులను వేగవంతం చేసి, నాణ్యతతో త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మైనార్టీ సంక్షేమ శాఖ ద్వారా చేపడుతున్న ఈ కార్యక్రమాలు విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు ఎంతగానో ఉపయోగపడతాయని మంత్రి ఫరూక్ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నంద్యాల మండల టిడిపి కన్వీనర్ మునగాల విశ్వనాథరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, పబ్బతి వేణు, కామిని మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.







# మిట్ట కందాల అంగన్వాడీ కేంద్ర చిన్నారుల ఆరోగ్యం పూర్తిగా స్థిరం

**నంద్యాల నవంబర్ 20ఆంధ్ర ప్రగతి**నంద్యాల జిల్లాలోని మిట్ట కందాల గ్రామం మూడవ అంగన్వాడి కేంద్రంలో బుధవారం సాయంత్రం ఎనిమిది మంది చిన్నారులు అస్వస్థతకు గురి కావడంతో వైద్య చికిత్సలు అందించడం జరిగిందని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. చిన్నారుల ఆరోగ్యం స్థిరంగా ఉండడంతో వారందరినీ కూడా హాస్పిటల్ నుండి తమ ఇళ్లకు పంపడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో అంగన్వాడి కేంద్రానికి సరఫరా చేసే ఆహార పదార్థాల నమూనాలను సేకరించి ల్యాబ్ పరీక్షలకు పంపించామని, సంబంధిత రిపోర్టులు అందవలసి ఉన్నాయని కలెక్టర్ తెలిపారు.



# టీడీపీ నాయకుల సమిష్టి కృషితో నంద్యాల మున్సిపల్ పీఠాన్ని కైవసం చేసుకుందాం.

**20ఏళ్ళ నిరంకుశ కుటుంబ పాలన నుండి నంద్యాల మున్సిపాలిటిని విముక్తి చేద్దాం.**

**-తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి. ఎన్ఎండి ఫిరోజ్.**





**ఆంధ్రప్రదేశ్ నంద్యాల టౌన్ నవంబర్ 20:**
తెలుగుదేశం పార్టీ నంద్యాల పట్టణ నాయకుల ఆత్మీయ అల్పాహార సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన నంద్యాల జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి. ఫిరోజ్ తెలుగుదేశం పార్టీ నాయకులందరితో కలసి అల్పాహారం సేవించారు. అనంతరం ఎన్ఎండి. ఫిరోజ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నాయకులందరూ గత వైసీపీ ప్రభుత్వ అరాచకాలను ఎదుర్కొంటూ ప్రజలను ఏకం చేసి, సమిష్టిగా కృషి చేసిన ఫలితంగా నంద్యాలలో మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ ని భారీ మెజారిటీతో గెలిపించి టీడీపీ జెండాను ఎగరేశామని గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతూ, ప్రజల విశ్వాసాన్ని ఆధారాభిమానలను పొందామని తెలిపారు. రాబోయే రోజుల్లో బూత్ వారీగా ప్రణాళికలను సిద్ధం చేసి ప్రజలకు కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పధకాల గురించి ఇంటింటికి చేరుకొని ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలన్నారు.
నంద్యాలలో తెలుగుదేశం పార్టీకి అంకితభావంతో పనిచేసిన ప్రతి ఒక్కరినీ గుర్తించి నామినేటెడ్ పదవులు అందిస్తున్నామని, పార్టీ పట్ల నిబద్ధత చూపిన కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఆయన హామీ ఇచ్చారు. అదే విధంగా రాబోయే మున్సిపల్ ఎన్నికలకు సిద్ధమై, సమిష్టి కృషితో ప్రజల మద్దతుతో నంద్యాల మున్సిపల్ పీఠాన్ని అత్యంత భారీ మెజారిటీతో కైవసం చెయ్యాలని పిలుపునిచ్చారు. ఇటీవల తెలుగుదేశం పార్టీ పట్టణ, క్లస్టర్, యూనిట్, వార్డు బూత్ ఇంచార్జ్‌లుగా ఎన్నికై ప్రమాణ స్వీకారం చేసిన ప్రతి నాయకుడికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మనియార్ ఖలీల్ అహ్మద్, దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ దూదేకుల దస్తగిరి, సగర ఉప్పర కార్పొరేషన్ డైరెక్టర్ ఉప్పరి సురేష్, కౌన్సిలర్లు నాగార్జున,శ్రీదేవి మాజీ కౌన్సిలర్లు మిద్దె హుస్సేని, శివ శంకర్ యాదవ్, కృపాకర్ పట్టణ క్లస్టర్,వార్డుఇంచార్జ్ లు తదితరులు పాల్గొన్నారు.

# విజ్ఞాన భాండాగారాలు గ్రంథాలయాలు : బిసి రాజారెడ్డి

**- ఘనంగా 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు - ముఖ్య అతిథిగా హాజరైన బిసి రాజారెడ్డి**





**ఆంధ్ర ప్రగతి బనగానపల్లె నవంబర్ 20:** గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డి అన్నారు. బనగానపల్లె గ్రంథాలయంలో 14 నుంచి 20వ తేదీ వరకు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా గురువారం జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమానికి బిసి రాజారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బిసి రాజారెడ్డి మాట్లాడుతూ... నేటి ఆధునిక ప్రపంచంలో గ్రంథాలయాల ప్రాముఖ్యత రోజుకు తగ్గిపోతుండటం ఎంతో బాధాకరమన్నారు. గ్రంథాలయాల పితామహుడు గాడిచర్ల హరి సర్వోత్తమరావు గారు విద్యా వ్యవస్థను బాగు చేయాలనే సదుద్దేశంతో గ్రంథాలయాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారన్నారు. చిన్న, పెద్ద అనే తేడా లేకుండా అందరికీ గ్రంథాలయాల్లో ఉచిత ప్రవేశం కల్పించి అవసరమైన పుస్తకాలు నిల్వ ఉండేలా చూశారన్నారు. నేటి ఆధునిక ప్రపంచంలో గ్రంథాలయాలను విస్మరించి టెక్నాలజీ వైపు మొగ్గు చూపుతూ విజ్ఞానాన్ని దూరం చేసుకుంటుండడం ఆందోళనకరమన్నారు. పుస్తక పఠనం వల్ల శరీరంలోని మెదడు చురుగ్గా పనిచేయడంతో పాటు జ్ఞాపకశక్తిని పెంపొందిస్తుందని, ఆ సమాచారం మనకు జీవితాంతం గుర్తుంటుందన్నారు. నేటి యువత సెల్ ఫోన్ మోజులో పడి సమయాన్ని వృధా చేసుకోవడంతో పాటు అనారోగ్యాలను కొన్ని తెచ్చుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యువతతో పాటు విద్యార్థిని , విద్యార్థులు గ్రంథాలయాలను సందర్శించి పుస్తక పఠనాన్ని ఒక అలవాటుగా మార్చుకోవాలని సూచించారు. బనగానపల్లె పట్టణ నడిబొడ్డున గ్రంథాలయం ఉండడం అదృష్టం అన్నారు. దానిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆర్యవైశ్య మహాసభ నంద్యాల జిల్లా అధ్యక్షులు, టిడిపి వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు టంగుటూరు శీనయ్య మాట్లాడుతూ... 58వ జాతీయ గ్రంథాలయ



వారోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్న అధికారులను అభినందించారు. గ్రంథాలయాలు దేవాలయాలతో సమానమన్నారు. జ్ఞానాన్ని సంబంధించిన గ్రంథాలయాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారి మధు శేఖర్ , భానుముక్కల సొసైటీ చైర్మన్ అత్తర్ అబ్దుల్ కలాం, బిజెపి నాయకులు బచ్చు శరత్చంద్ర కుమార్, జంగం శెట్టి ఇస్మాయిల్ ఖాన్ , మల్లారెడ్డి టీచర్ నాగరాజు, భరతుడు, ఫణీంద్రయ్య పాల్గొన్నారు.

# తిరుపతి చేరుకున్న రాష్ట్రపతికి ఘనంగా స్వాగతం

**తిరుచానూరులో పద్మావతి అమ్మవారి దర్శనం**

**నేడు శ్రీవారిని దర్శించుకోనున్న ముర్ము**




తిరుమల, **నవంబర్ 20ఆంధ్ర ప్రగతి** భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గురువారం మధ్యాహ్నం రేణిగుంట విమానాశ్రయం చేరుకున్నారు. ఈ సందర్భంగా ఏపీ రాష్ట్ర హోమ్ మంత్రి వంగలపూడి అనిత, టీటీడీ ఉన్నతాధికారులతోపాటు కూటమిలోని పార్టీల నేతలు ఆమెకు ఘనస్వాగతం పలికారు. అనంతరం రోడ్డు మార్గం ద్వారా తిరుచానూరుకు రాష్ట్రపతి చేరుకున్నారు. తిరుచానూరులో కొలువు తీరిన శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తర్వాత అమ్మవారి తీర్థ ప్రసాదాలను రాష్ట్రపతికి వేద పండితులు అందజేశారు. ఇక రాష్ట్రపతి పర్యటన సందర్భంగా తిరుచానూరు లో పటిష్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. స్థానికుల రాకపోకలను నిలిపివేశారు. దాంతో స్థానికులు కొంత ఇబ్బంది పడ్డారు. ఇక తిరుచానూరు పర్యటన ముగించుకుని.. సాయంత్రం రోడ్డు మార్గం ద్వారా రాష్ట్రపతి తిరుమల చేరుకుంటారు. రాత్రికి పద్మావతి అతిథి గృహంలో ఆమె బస చేస్తారు. శుక్రవారం ఉదయం శ్రీవెంకటేశ్వర స్వామి వారిని రాష్ట్రపతి దర్శించుకోనున్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పర్యటన నేపథ్యంలో తిరుమలలో సైతం పటిష్టమైన భద్రతాను ఏర్పాటు చేశారు. తిరుపతి పర్యటన ముగిసిన అనంతరం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్‌కు బయలుదేరి వెళ్లనున్నారు.

--------------------

# సోషల్ మీడియా చర్చలో ఎగ్‌ఫ్రీజింగ్

**ముందే దాచుకున్న అండాలతో ఎప్పుడైన గర్భం -ఉపాసన కామినేని పోస్ట్‌తో ఇప్పుడు సర్వత్రా ఆసక్తి**

హైదరాబాద్, **నవంబర్ 20ఆంధ్ర ప్రగతి**

టాలీవుడ్ నటుడు రామ్ చరణ్ భార్య ఉపాసన కామినేని కొణిదల. ఇటీవల ఐఐటీ హైదరాబాద్ ఈవెంట్‌లో ఎగ్ ఫ్రీజింగ్‌పై చేసిన వ్యాఖ్యలు వివాదం సృష్టించాయి. అలాగే ఇప్పుడు ఎగ్ ఫ్రీజ్‌పై చర్చలు మొదలయ్యాయి. దీనిపై సర్వత్రా ఆసక్తి కూడా కనిపిస్తోంది. ఇదో రకంగా మంచిదే. కొత్త అంశాలను నవదంపతులు తెలుసుకునే అవకాశం రావడంతో సోషల్ మీడియాలో చర్చకు దారితీసింది. ఇక వివరాల్లోకి వెళితే...ఈ వివాదం నేపథ్యంలో ఉపాసన మళ్లీ స్పందించారు. ఎక్స్ అకౌంట్‌లో తన వ్యాఖ్యలను సమర్థిస్తూ ఓ పోస్టు చేశారు. కెరీర్‌పై దృష్టి పెట్టే మహిళలు.. తమ ఎగ్స్‌ను ఫ్రీజ్ చేసుకోవాలని, ఆ తర్వాత తమకు నచ్చిన సమయంలో గర్భాన్ని దాల్చాలని ఉపాసన సలహా ఇచ్చారు. ఆ సలహాపై దేశవ్యాప్తంగా చర్చ మొదలైంది. డాక్టర్లు, ఇన్‌ఫ్లూయన్సెర్లు, సోషల్ మీడియా యూజర్లు ఉపాసన వ్యాఖ్యలను తొలుత తప్పుపట్టారు. ఆ వ్యాఖ్యల పట్ల స్పష్టత కావాలని కొందరు ఆన్‌లైన్‌లో ఆమెను అడిగారు. ఈ నేపథ్యంలో ఉపాసన మళ్లీ ఎగ్ ఫ్రీజింగ్ గురించి స్పందించారు. అండాల సంరక్షణపై ఆరోగ్యకరమైన చర్చ జరుగుతున్నట్లు ఆమె చెప్పారు. తన వ్యాఖ్యలు ప్రజల్లో చర్చకు దారితీయడం సంతోషకరమని అన్నారు. ప్రజల స్పందన గౌరవిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఎగ్ ఫ్రీజింగ్ వల్ల కలిగే లాభనష్టాల గురించి ఆమె వెల్లడించారు. తన వ్యక్తిగత



అనుభవాలను ఆమె తన పోస్టులో పేర్కొన్నారు. పెళ్లి, ఫలదీకరణ గురించి ఆమె తన పోస్టులో రాశారు. తనకు 27 ఏళ్ల వయసులో పెళ్లి జరిగిందని, తన ఇష్టపూర్వకంగా జరిగిందని, 29 ఏళ్ల వయసులో వ్యక్తిగత, ఆరోగ్య కారణాల దృష్ట్యా తన అండాలను ఫ్రీజ్ చేయాలని నిర్ణయించుకున్నానని, 36 ఏళ్ల వయసులో తనకు తొలి సంతానం కలిగిందని, 39 ఏళ్ల వయసులో కవల పిల్లలకు జన్మనివ్వనున్నట్లు ఉపాసన తన పోస్టులో తెలిపారు. పెళ్లి, కెరీర్ మధ్య పోటీ సహజమే అని, కానీ నిండు జీవితంలో అవి రెండు ముఖ్యమే అని, అయితే నేను ఆ రెండింటికి టైం ఫిక్స్ చేసుకున్నానని, తన హక్కును తాను వినియోగించుకున్నట్లు ఉపాసన పేర్కొన్నారు. మర్యాద పూర్వకంగా స్పందిస్తున్న తన ఫాలోవర్లకు ఉపాసన థ్యాంక్స్ చెప్పింది. ఉద్యోగ సంస్థలు మహిళలకు ఎక్కువ అవకాశాలు ఇవ్వాలన్న అభిప్రాయాన్ని ఆమె వ్యక్తం చేసింది. ఐఐటీ హైదరాబాద్‌లో జరిగిన కెరీర్ కౌన్సిలింగ్‌లో మాట్లాడుతూ.. మహిళలకు అతిపెద్ద బీమా తమ అండాలను ఫ్రీజ్ చేసుకోవడమే అని ఆమె అన్నారు. ఎందుకంటే ఎప్పుడు పెళ్లి చేసుకోవాలి, ఎప్పుడు పిల్లలను కనాలన్న అంశాలపై నిర్ణయం తీసుకోవడం సులువు అవుతుందన్నారు. ఆర్థికంగా బలోపేతం అయిన తర్వాత ఆ నిర్ణయాలను అమలు చేయవచ్చు అని ఆమె అన్నారు. ఎంత మంది పెళ్లి చేసుకోవాలని విద్యార్థులను ఉపాసన ప్రశ్న అడిగిన సమయంలో.. అమ్మాయిల కన్నా అబ్బాయిలే ఎక్కువ మంది చేతులు లేపారు. దీనిపై ఉపాసన స్పందిస్తూ.. ఇది ప్రగతిశీల భారత్‌కు నిదర్శనమన్నారు. ఉపాసన చేసిన ఆ సూచన వల్ల ఆన్‌లైన్‌లో విమర్శలు వెల్లువెత్తాయి. తన సలహా జీవసంబంధమైన పరిమితులకు భిన్నంగా ఉన్నట్లు కొందరు విమర్శకులు పేర్కొన్నారు. ఫెర్టిలిటీ చికిత్స సులువైన అంశం కాదన్నారు. ఐవీఎఫ్, ఎగ్ ఫ్రీజింగ్ వల్ల ఆర్థిక ఇబ్బందులు తలెత్తుతాయన్నారు. ఓ ప్రముఖ గైనకాలజిస్ట్ స్పందిస్తూ .. బ్యాంకుల్లో కోట్లు ఉన్నవాళ్లు ఎగ్ ఫ్రీజింగ్ గురించి సలహా ఇవ్వడం సులువే అన్నారు. ఐవీఎఫ్ చికిత్సకు లక్షలు ఖర్చు అవుతోందన్నారు. ఎగ్ ఫ్రీజింగ్ కోసం ప్రతి ఏడాది లక్షల్లో ఖర్చు అవుతుందన్నారు. ఒక్క సిట్టింగ్ కూడా ఖర్చు చేయలేని మహిళలు ఉన్నట్లు తెలిపారు. ఒకవేళ అండాలను ఫ్రీజ్ చేసినా.. అవి చివరకు విజయవంతంగా గర్భం దాల్చేం అవకాశం ఉంటుందో లేదో చెప్పలేమని మరో గైనిక్ డాక్టర్ అన్నారు.

# కండువా ఊపుతూ హుషారెత్తించిన మోడీ

**సోషల్ మీడియాలో ట్రెండిగ్**



పాట్నా, **నవంబర్ 20ఆంధ్ర ప్రగతి:** ప్రధాని నరేంద్ర మోదీ ఇవాళ సోషల్ మీడియాలో ట్రెండింగ్ అయ్యారు. . బిహార్‌లో ఎన్డీయే విజయాన్ని పూర్తిగా ఆస్వాదిస్తున్న ప్రధాని మోదీ, 'గంచా మూమెంట్' తీసుకొచ్చారు. మెడలోని కండువా తీసి తలపై గుండ్రంగా తిప్పుతూ జనాన్ని ఉర్రూతలూగించారు. బిహార్ ముఖ్యమంత్రి నీతీష్ కుమార్ ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరైన ప్రధాని ఉదయం నుంచీ చాలా ఉత్సాహంగా కనిపించారు. వేదిక వద్దకు చేరుకునే సందర్భంలో కూడా ప్రధాని తన కండువా గాల్లో ఊపుతూ అక్కడికి చేరుకున్న ప్రజల్ని ఉత్సాహపరిచే యత్నం చేశారు. కాగా, బిహార్‌కు పదవసారి ముఖ్యమంత్రిగా నితీష్ కుమార్ గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్రమోదీ, అమిత్ షా తదితర ఎన్డీయే పెద్దలు హాజరయ్యారు. పాట్నాలోని గాంధీ మైదాన్‌లో జరిగిన ఈ వేడుకకు భారీ ఎత్తున జనం హాజరయ్యారు. ఈ సందర్భంగా పీఎం మోదీ తన కండువాతో జనాల్ని ఉత్సాహపర్చారు. ముఖ్యమంత్రి, మంత్రుల చేత గవర్నర్ ఆరిఫ్ మొహమ్మద్ ఖాన్ ప్రమాణ స్వీకారాలు చేయించారు. ముఖ్యమంత్రిగా నితీష్ కుమార్ (జేడీ-యూ), బీజేపీ నేతలు సామ్రాట్ చౌదరీ, విజయ్ కుమార్ సిన్హా ఉప ముఖ్యమంత్రులుగా, మరో 26 మంది మంత్రులుగా ఇవాళ ప్రమాణ స్వీకారం చేశారు.

--------

# పత్తికి 'మద్దతు' రైతులకా.? వ్యాపారులకా..?

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా నవంబర్ 20:**

రాష్ట్రంలో పత్తి రైతుల కష్టాలు వర్ణనాతీతం. ఒకవైపు అతివృష్టి, మరోవైపు అనావృష్టి సమస్యలతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పంట చేతికందే సమయంలో మొంథా తుఫాను రావడంతో తీవ్రంగా నష్టపోయారు. రెండేండ్ల క్రితం తీవ్ర కరువుతో అల్లాడిన రైతులు, ఈ ఏడాది అతివృష్టి కారణంగా కుదేలయ్యారు. అధిక వర్షాల వల్ల పత్తి పంట ఎర్రగా మారింది, గులాబీరంగు పురుగు సోకి పత్తి మొగ్గ, పూత, పింద, కాయ రాలిపోయి తీవ్రనష్టం వాటిల్లింది. ఎన్ని మందులు వాడినా అదుపుగాని పరిస్థితి నెలకొంది.



ఇలాంటి పరిస్థితుల్లో పత్తి రైతాంగానికి అండగా ఉండాల్సిన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోకపోగా వారికి ప్రతిబంధకాలు సృష్టిస్తున్నాయి. తెల్లబంగారంగా పిలవబడే పత్తి ఒక ముఖ్యమైన వాణిజ్య పంట రాష్ట్రంలో ప్రతి సాగు ప్రధానంగా ఖరీఫ్ సీజన్‌లో సాగుచేస్తారు. ఆంధ్రాలో సాగు చేసే పత్తి లాంగ్ స్టేపుల్ (దూది పింజ) కలిగి గట్టిగా ఉండటం వల్ల దేశీయంగా, అంతర్జాతీయంగా మంచి ధర పలుకుతుంది. దీనివల్ల పత్తి సాగుకు రైతుల మొగ్గు చూపుతు న్నారు. దీంతో ఆంధ్రా ,తెలంగాణ గుజరాత్, మహారాష్ట్ర తర్వాత మూడో స్థానంలో ఉంది.

ఈ ఏడాది మొత్తం 45.32 లక్షల ఎకరాల్లో పత్తి సాగు చేయగా 28.20 లక్షల టన్నుల దిగుబడి వస్తుందని అంచనా. పత్తి పంటకు ఈ సంవత్సరం కేంద్రం రూ.8110 మద్దతు ధరగా నిర్ణయించింది. ఇదే మద్దతు ధర గతేడాది రూ.7521. రూ. 589 మద్దతు ధర పెంచా మని ప్రభుత్వం గొప్పగా చెప్పుకుంటున్నా, పెరిగిన పత్తి విత్తనాల ధరలు, ఎరువులు, పురుగు మందులు, కూలి రేట్లు రైతులకు అంతకన్నా భారమే ఎక్కువ. స్వామినాథన్ కమిషన్ సిఫారసు ప్రకారం కచ్చితంగా లెక్కకడితే పత్తికి మద్దతు ధర రూ.10,075 దాకా వస్తుంది.

ఈ రేటు ఇస్తే గాని గిట్టుబాటు కాదు. 2024 సంవత్సరం బిటి పత్తిపై విత్తనానికి ఒక ప్యాకెట్ కు 864 ధర ఉండగా ప్రస్తుతం 37 పెంచి 901 రూపాయలుగా నిర్ణయించింది. ఇదే పత్తి ప్యాకెట్ 2018లో 690 మాత్రమే.రాష్ట్రంలో మొత్తం వ్యవసాయ కమతాల్లో సుమారు 33.7 లేదా మూడింట ఒక వంతు పత్తి సాగు క్షేత్రాలుండగా పత్తి సాగులో చిన్న,సన్నకారు రైతులే అధికం.

రాష్ట్రంలో అక్టోబర్ 23 నుంచి సీసీఐ కొనుగోళ్లను ప్రారంభించింది. కానీ నామమాత్రంగానే పత్తి కొంటున్నది. 24 లక్షల మంది రైతులుంటే 10,759 మంది మాత్రమే కొనుగోలు కేంద్రాలకు పత్తిని తీసుకొచ్చారు. కొనుగోలు కేంద్రం నిర్వాహకులు ఎంత వీలైతే అంత పత్తి కొనుగోళ్లలో కోత పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని రైతులే ఆరోపిస్తున్నారు. ఎందుకంటే తేమ, నాసిరకం, రంగు మారిందని, గింజ పొడవుగా లేదని ఇలాంటి పలు కారణాలతో పత్తిని నిరాకరిస్తున్నారు. సీసీఐ అధికారులు, ప్రయివేటు వ్యాపారులతో కుమ్మక్కై కేంద్రాల్లో కొర్రీలు పెట్టి రైతులు నుంచి పత్తి కొనుగోలు చేయకుండా వారిని తిరిగి పంపిస్తున్న విమర్శలు కూడా వస్తున్నాయి.

సీసీఐ తిరస్కరించిన పత్తిని ప్రయివేటు వ్యాపారులు రైతుల నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేసి, అదే పత్తి తిరిగి దొంగ ఖాతాల పేరుతో సీసీఐకి విక్రయిస్తున్నట్టు తెలుస్తోంది. అమ్మకాల్లో పారదర్శకత కోసం ప్రవేశపెట్టిన కపాస్ కిసాన్ యాప్ కూడా రైతులకు అనేక సమస్యలు తెచ్చిపెట్టింది. ఏ జిన్నింగ్ మిల్లుకి, ఏ సమయంలో తీసుకెళ్తారనే అంశాలు పొందుపరిచి స్లాట్ బుక్ చేసుకోవాలి. మూడుసార్ల కన్నా ఎక్కువ బుక్ చేస్తే వివరాలు తీసుకోవడం లేదు. ర్కెటతులకు గ్రామ, మండల స్థాయిలో అవగాహన కల్పించి తర్వాత అమలు చేయాల్సిన అధికారులు ప్రభుత్వం గుడ్డిగా రైతులపై ప్రవేశపెట్టడంతో అది సమస్యగా మారింది.

స్లాట్ బుకింగ్ చేసుకున్న రైతులు తెచ్చే పత్తి మాత్రమే కొనుగోలు చేయటం జరుగుతుందన్న రీతిలో సీసీఐ చెబు తున్నది. దీంతో రైతులు ఇవన్నీ భరించలేక ప్రయివేటు వ్యాపారులు వద్దమార్కెట్ కమిటీలో పత్తిని విక్రయించేందుకు ఆశ్రయిస్తున్నారు.

పత్తి కొనుగోలును ఎకరానికి ఏడు క్వింటాళ్లకు పరిమితం చేయడం మరో సమస్య.రాష్ట్రంలో 45.32 లక్షల ఎకరాల్లో పత్తి సాగు కాగా ఎకరాకు సగటున 11.74 క్వింటాల్ చొప్పున పత్తి దిగుబడి వస్తుందని వ్యవసాయశాఖ ఇచ్చిన నివేదికకు అనుగుణంగా పన్నెండు క్వింటాళ్ల చొప్పున సీసీఐ కొనుగోలు ప్రారంభించింది. రెండో తారీఖున హఠాత్తుగాయు కొనుగోలును పరిమితం చేస్తూ ఏడు క్వింటాళ్లకు తగ్గిస్తున్నట్టు రాష్ట్ర అధికారులకు సమాచారమిచ్చింది. దీనికి కారణం దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో పత్తిసాగు సగటు దిగుబడిపై కేంద్ర ఆర్థిక గణాంక శాఖ డైరెక్టర్ నివేదిక ప్రకారం ఆంధ్రాలో ఈ సీజన్‌లో ఎకరాకు ఏడుక్వింటాళ్లు దిగుబడి వస్తుందని తెలిపింది.

అందుకే ఆ మేరకు కొనుగోలుకు అనుమతించామని సీసీఐ చెబుతున్నది. కానీ సీసీఐ మద్దతు ధరకు కొనుగోలు చేసిన పత్తి 21 లక్షల మెట్రిక్ టన్నులు కాగా దాన్ని విక్రయించిన రైతులు తొమ్మిది లక్షల మంది రైతులు మాత్రమే. పత్తి సాగుకు పెట్టిన పెట్టుబడి కూడా దక్కక తీవ్రంగా నష్టపోయిన రైతన్నను పత్తి మిల్లర్లు, దళారులు మోసం చేస్తూ దోచుకుతింటున్నారు.తరుగు పేరుతో రూ.200 నుంచి 500 వరకు అడ్డగోలుగా తగ్గిస్తున్నారు. ఈ దోపిడీలో మిల్లు యజమానులతో పాటు దళారులు, ట్రాన్స్‌పోర్టు డ్రైవర్లు కూడా భాగస్వాములవ్వడం బాధాకరం. ఈ త్రిముఖ దాడి (మిల్లు యాజమాన్యం, దళారులు, డ్రైవర్లు) కారణంగా చిన్న సన్నకారు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఈ విషయం అధికారులకు పాలకవర్గానికి తెలిసినా పట్టించుకోవటం లేదు. ఓవైపు పత్తి రైతులకు మద్దతు కల్పిస్తున్నామని కేంద్రం చెబుతున్నది. రైతులు పండించిన పంటను పూర్తిగా కొనుగోలు చేసి వారికి చేయూతనందిస్తున్నామని ప్రచారం చేసుకుంటున్నది.

కానీ, క్షేత్రస్థాయిలో మాత్రం కఠిన నిబంధనలు అమలు చేస్తూ రైతులను అనేక ఇబ్బం దులకు గురిచేస్తున్నది. అధిక వర్షాలతో పత్తిలో తేమ శాతం పెరిగింది. క్షేత్రస్థాయిలో పరిస్థితిని గుర్తించకుండా ఎనిమిది శాతం లోపు ఉంటేనే మద్దతు ధర అని, ఆ తర్వాత ప్రతి పాయింట్‌కు 81 రూపాయలు కోత పెట్టడం, అలాగే 12 శాతం మించి ఉంటే కొనకపోవటం ప్రయివేటు వ్యాపారుల ప్రయోజనానికే. చాలాచోట్ల తేమ శాతం 15 నుంచి 20 దాకా ఉంటుంది. ఈ పత్తిని కొనకపోతే వారు ఏం చేస్తారు. తక్కువ ధరకు దళారులే కొనుగోలు చేస్తారు.ఇదంతా ఓ మోసం.

కేంద్ర ప్రభుత్వం విదేశాల నుంచి పత్తి దిగుమతులపై ఉన్న సుంకాన్ని ఎత్తేస్తూ నిర్ణయం తీసుకున్నది. ఇది ఆగస్టు 19 నుంచి సెప్టెంబర్ 30వ తేదీ వరకు మాత్రమే అమల్లో ఉంటుందని తొలుత కేంద్రం ప్రకటించింది. తర్వాత దీన్ని ఈ ఏడాది డిసెంబర్ 31వ తేదీ వరకు పొడిగించింది. మన దేశం ప్రపంచంలో అతిపెద్ద పత్తి ఉత్పత్తిదారుల్లో ఒకటి అయినప్పటికీ విదేశాల నుంచి పత్తి దిగుమతి చేయటం రైతులకు అన్యాయం చేయడమే. అమెరికా ఒత్తిడితోనే కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది. ఇది దేశీయ పత్తిరంగంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. దిగుమతి సుంకం ఎత్తివేయడంతో టెక్స్ టైల్స్ పరిశ్రమకు దేశీపత్తితో పోల్చితే విదేశీ పత్తి తక్కువ ధరకు లభిస్తుంది. ఈ దెబ్బతో దేశీ పత్తి డిమాండ్ పడిపోయింది.

మనదేశంలో అక్టోబర్ నుంచి డిసెంబర్ వరకే పత్తి పంట వస్తుంది. ఇది చేతికొచ్చే సమయంలోనే సుంకం ఎత్తివేయ దంతో రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా తయారైంది. ఇదంతా చూసినప్పుడు పాలకులు వ్యవసాయరంగాన్ని బలపేతం చేస్తున్నారా? లేదంటే నిర్లక్ష్యం చేస్తున్నారా? వారు ప్రకటించే మద్దతు ధరలు, కపట ప్రేమలు ఎవరి ప్రయోజనాలను నెరవేరుస్తున్నాయి? ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ భజన వదిలి దేశానికి అన్నం పెట్టే రైతు వెన్నెముక ఇరగకుండా స్వామినాథన్ కమిషన్ సిఫారసు ప్రకారం కనీస మద్దతు ధర నిర్ణయించి సక్రమంగా అమలు చేయాలి. సబ్సిడీ గ్రాంటు,రుణాల పేరుతో ఆర్థిక సహాయం చేయాలి.నాణ్యమైన విత్తనాలందించి సాంకేతికతను పెంచే విధంగా కృషి చేయాలి. అప్పుడు మాత్రమే పత్తి రైతుల జీవితాల్లో వెలుగులు చూడగలం.

# వన్డే సిరీస్‌కు టీమిండియా కెప్టెన్‌గా రాహుల్!

**• దక్షిణాఫ్రికా వన్డేతో రోహిత్, కోహ్లీ పునరాగమనం**



భారత్ -దక్షిణాఫ్రికా మధ్య జరుగుతున్న టెస్ట్ సిరీస్ ఉత్కంఠభరితంగా సాగుతోంది. మొదటి టెస్ట్ 30 పరుగుల తేడాతో ఓడిపోయిన తర్వాత, టీమ్ ఇండియా ఇప్పుడు నవంబర్ 22 నుంచి గౌహతిలో రెండో టెస్ట్ ఆడనుంది. దీని తరువాత, రెండు జట్లు నవంబర్ 30 నుంచి ప్రారంభమయ్యే మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో తలపడనున్నాయి. వన్డే సిరీస్ కోసం బీసీసీఐ ఎలాంటి జట్టును సిద్ధం చేస్తుందో చాలా పేర్లు బయటకు వచ్చాయి. ఈసారి చాలా పెద్ద పేర్ల పునరాగమనం చర్చను మరింత పెంచింది. వన్డే సిరీస్‌కు కెప్టెన్సీ కెఎల్ రాహుల్‌కు దక్కే అవకాశం ఉంది. శుభ్‌మన్ గిల్ గాయం కారణంగా ఆడటం అనుమానంగా ఉంది. అటువంటి పరిస్థితిలో, రాహుల్‌ను కెప్టెన్‌గా నియమించడం దాదాపు ఖాయం. భారత్, దక్షిణాఫ్రికా మధ్య వన్డే మ్యాచ్‌లు నవంబర్ 30, డిసెంబర్ 3, డిసెంబర్ 6 తేదీల్లో జరగనున్నాయి.చాలా కాలం తర్వాత వన్డేల్లో భారత్ ఇద్దరు దిగ్గజ ఆటగాళ్ళు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఒకేసారి కనిపించారు. ఆస్ట్రేలియాతో జరిగిన ఇటీవలి వన్డే సిరీస్‌లో రోహిత్ అద్భుత ప్రదర్శన చేశాడు. ప్రారంభ మ్యాచ్‌లో తక్కువ పరుగులు చేసిన తర్వాత, అతను రెండో వన్డేలో అర్ధ సెంచరీ, మూడవ మ్యాచ్‌లో అద్భుతమైన సెంచరీ సాధించి ప్లేయర్ ఆఫ్ ద సిరీస్ అవార్డును గెలుచుకున్నాడు. విరాట్ కోహ్లీ కూడా తన క్లాస్‌తో అందరినీ ఆకట్టుకున్నాడు. మొదటి రెండు మ్యాచ్‌ల్లో విఫలమైన తర్వాత, అతను మూడవ వన్డేలో 74 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచి భారత్‌ను గెలిపించాడు. ఛేజింగ్‌లో తనకంటే గొప్పవారు లేరని మరోసారి నిరూపించాడు. దక్షిణాఫ్రికాతో జరిగే మ్యాచ్‌లో ఈ జోడీ జట్టుకు రన్ మెషిన్ అవుతుందని భావిస్తున్నారు. ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా ఆసియా కప్‌లో గాయపడిన తర్వాత ఇప్పుడు పూర్తిగా కోలుకున్నాడు. అతని రాక టీమ్ ఇండియా బ్యాలెన్సింగ్‌ను మరింత బలోపేతం చేస్తుంది. హార్దిక్ బ్యాటింగ్, బౌలింగ్ రెండింటిలోనూ ముఖ్యమైన పాత్ర పోషిస్తాడు. వేగవంతమైన బౌలర్ జస్ప్రీత్ బుమ్రాకు ఆస్ట్రేలియాతో జరిగిన %ాణ×% సిరీస్‌లో విశ్రాంతి ఇచ్చారు, కాని ఇప్పుడు అతను కూడా వన్డే సిరీస్‌లో తిరిగి రావచ్చు. అతని ఉనికి భారత బౌలింగ్‌కు పదును పెడుతుంది. అదేవిధంగా, దేశవాళీ క్రికెట్‌లో నిరంతరం పరుగులు సాధిస్తున్న రుతురాజ్ గైక్వాడ్‌కు కూడా జట్టులో చోటు దక్కే అవకాశం ఉంది. అతని ఫామ్, స్థిరత్వం జట్టుకు పెద్ద ప్లస్ పాయింట్.



# దీక్ష స్వర్ణ చరిత్ర

## మహిత్‌కు రజతం.. బధిర ఒలింపిక్స్

టోక్యో : బధిర ఒలింపిక్స్‌లో భారత గోల్ఫర్ దీక్షా డాగర్ చరిత్ర సృష్టించింది. గురువారం జరిగిన మహిళల వ్యక్తిగత స్ట్రోక్‌ప్లే ఫైనల్ రౌండ్‌లో 24 ఏళ్ల దీక్ష అద్భుత ప్రదర్శనతో స్వర్ణం దక్కించుకుంది. 2021 బధిర ఒలింపిక్స్‌లో పసిడి పతకం సొంతం చేసుకున్న దీక్షా డాగర్ ఈసారి ఆ పతకాన్ని నిలబెట్టుకోవడం ద్వారా కొత్త చరిత్ర లిఖించింది. షూటింగ్ మహిళల 50 మీ. ప్రోన్ ఫైనల్లో మహిత్ సంధూ 246.1 పాయింట్లు స్కోరు చేసి రజత పతకం చేజిక్కించుకుంది. ఈ ఒలింపిక్స్‌లో మహిత్ సంధూకిది మూడో పతకం. క్వాలిఫికేషన్‌లో సంధూ ప్రపంచ రికార్డు సృష్టించింది.

# ఐపీఎల్ ఫ్రాంచైజీలు భారీ బిడ్స్‌కు రెడీ

**• పలువురు స్టార్ ప్లేయర్ల కోసం సిద్ధం**



అబుదాబిలో డిసెంబర్ 16న ఐపీఎల్ 2026 మినీ వేలం జరగనుంది. ఇక పలువురు స్టార్ ప్లేయర్ల కోసం.. ఐపీఎల్ ఫ్రాంచైజీలు భారీ బిడ్స్‌కు రెడీ అవుతున్నాయి. అయితే ఈసారి చాలా మంది ఆటగాళ్లు వేలంలోకి వస్తుండగా.. వారిపై భారీ ధర పలికే ఛాన్స్ ఉంది. ఇప్పటివరకూ ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక ధరకు అమ్ముడైన రిషబ్ పంత్ రికార్డును కూడా బద్దలు కొట్టేందుకు.. ఓ ముగ్గురు ప్లేయర్లు లైన్‌లో సిద్ధంగా ఉన్నారు. ఐపీఎల్ 19వ సీజన్ వేలం డిసెంబర్ 16న అబుదాబిలో జరగనుంది. అయితే ఇది మినీ వేలం కావడంతో ఒకే రోజులో క్లోజ్ అవ్వనుంది. కామెరాన్ గ్రీన్ నుండి ఆండ్రీ రస్సెల్ వరకు.. పలువురు స్టార్ ఆటగాళ్ల కోసం ఐపీఎల్ ఫ్రాంచైజీలు భారీ బిడ్లకు సిద్ధమవుతున్నాయి. పంత్ పేరు మీదున్న రూ. 27 కోట్ల రికార్డు కూడా చెరిగే అవకాశం ఉంది.ఈ వేలంలో అందరి కంటే ముందున్న ఆటగాడు.. ఆస్ట్రేలియాకు చెందిన విధ్వంసక ఆల్‌రౌండర్ కామెరాన్ గ్రీన్. ఐపీఎల్ 2026 మినీ వేలంలోకి కామెరాన్ కూడా రానున్నాడు. ఐపీఎల్ 2024లో ఈ ప్లేయర్‌ని ఆర్సీబీ..ముంబై ఇండియన్స్ నుండి రూ. 17.5 కోట్లకు ట్రేడ్ చేసుకుంది. అయితే ఐపీఎల్ 2025 సీజన్‌లో కామెరాన్ గ్రీన్ గాయం కారణంగా ఆడలేకపోయాడు. కానీ ఈసారి ఫుల్ ఫామ్‌తో తిరిగి వస్తున్నాడు. ఈ క్రమంలో మెగా వేలంలో ఈ ఆటగాడి కోసం ఫ్రాంచైజీల మధ్య గట్టి పోటీ ఉండబోతోంది. కామెరాన్ గ్రీన్‌పై రూ. 25 కోట్ల వరకు బిడ్ పడే అవకాశం ఉంది. ఇక 2014 ఐపీఎల్ నుండి కోల్‌కతా నైట్ రైడర్స్ తరఫున ఆడుతున్న ఆండ్రీ రస్సెల్‌ను..ఈసారి రిలీజ్ చేయడంతో మినీ వేలంలోకి రాబోతున్నాడు. గత సీజన్‌లో ఈ ఆల్‌రౌండర్‌ను మెగా వేలంలో రూ. 12 కోట్లు చెల్లించి రిటైన్ చేసుకున్నారు. బ్యాట్, బాల్ రెండింటితోనూ మ్యాచ్‌ను మలుపు తిప్పగల సామర్థ్యం ఇతని సొంతం. అందువల్ల ఆండ్రీ రస్సెల్‌పై భారీ బిడ్ పడే అవకాశాలు ఎక్కువగానే ఉన్నాయి. గత సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ తరఫున ఆడిన శ్రీలంక ఫాస్ట్ బౌలర్ మతీష పతిరానాను.. ఈసారి విడుదల చేసింది. ఐపీఎల్ 2025లో మతీషను రూ. 13 కోట్లు చెల్లించి రిటైన్ చేసుకున్నారు. ఈ సూపర్ బౌలర్‌కు డెత్ ఓవర్లలో వికెట్లు తీయగల అద్భుతమైన సామర్థ్యం ఉంది. మతీష పతిరానాపై కూడా రూ. 10 కోట్ల వరకు బిడ్ పడే ఛాన్స్ ఉంది.

# 2026 మినీ వేలాన్ని ఆపేయండి

**• భారత మాజీ క్రికెటర్ రాబిన్ ఊతప్ప**



ఐపీఎల్ 2026 మినీ వేలాన్ని ఆపేయాలని బీసీసీఐకి భారత మాజీ క్రికెటర్ రాబిన్ ఊతప్ప సూచించాడు. ఈ వేలం ప్రక్రియను ఆపేసి ఏడాది పాటు ఆటగాళ్లను ట్రేడ్ చేసుకునే అవకాశం కల్పించాలన్నాడు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఐపీఎల్‌లో మార్పులు చేయాలని తెలిపాడు. రెండున్నర నెలల పాటు నిర్వహిస్తున్న ఈ టోర్నీని 6 నెలల టోర్నీగా మార్చాలని సూచించాడు. ఐపీఎల్‌లో కేకేఆర్‌కు ప్రాతినిథ్యం వహించిన రాబిన్ ఊతప్ప 205 మ్యాచ్‌లు ఆడి 4952 పరుగులు చేశాడు. 2014లో కేకేఆర్ టైటిల్ గెలవడంలో రాబిన్ ఊతప్ప 660 పరుగులతో కీలక పాత్ర పోషించాడు. తాజాగా ఐపీఎల్ గురించి మాట్లాడిన రాబిన్ ఊతప్ప.. లీగ్ స్వరూపాన్ని మార్చాలన్నాడు.'ఐపీఎల్ టోర్నీని స్టార్టప్ దశకు మించి తీసుకెళ్లడం లేదు. ప్రపంచంలోనే అత్యుత్తమ క్రికెట్ లీగ్ ఇది. మారుతున్న కాలానికి అనుగుణంగా టోర్నీని మార్చాలి. వేలం ప్రక్రియను నిలిపేసి ఏడాది పాటు ట్రేడ్ విండో తెరిచి ఉంచాలి. వేలాన్ని పక్కన పెట్టి డ్రాఫ్ట్ సిస్టమ్‌ను తీసుకు రావాలి. నేను ఐపీఎల్ ఆడుతున్నప్పటి నుంచి ఈ విషయం చెబుతున్నా. కానీ వారు టీవీ వినోదం గురించి మాత్రమే ఆలోచిస్తున్నారు. డ్రాఫ్ట్ విధానం అంతకంటే గొప్పది కావొచ్చు. ఇది అభిమానులను ఆకట్టుకుంటుంది. దీన్ని అమలు చేయండి. అంతేకాకుండా ఐపీఎల్ 6 నెలల లీగ్‌లాగా ఉండాలని నేను భావిస్తున్నాడు. మధ్యలో అంతర్జాతీయ మ్యాచ్‌లను నిర్వహించాలి. కానీ, ఐపీఎల్ అభివృద్ధి చెందాలి'అని రాబిన్ ఊతప్ప పేర్కొన్నారు. డ్రాఫ్ట్ సిస్టమ్ అంటే ఆటగాళ్లను సమాన పద్దతిలో జట్లకు కేటాయించడానికి ఉపయోగించే విధానం. అత్యుత్తమ ప్రతిభను కనబర్చే క్రికెటర్లపై ఒక ఫ్రాంచైజీ గుత్తాధిపత్యం ఉండకుండా జట్ల బలబలాల మధ్య సమతుల్యం తీసుకురావడానికి దీన్ని ప్రవేశపెట్టారు. డ్రాఫ్ట్‌లో అర్హత ఉన్న ఆటగాళ్ల సమూహం నుంచి జట్లు వంతులవారీగా ఎంపిక చేసుకుంటాయి.

# నేటి నుండి యాషెస్ సిరీస్



**• సిద్ధంగా ఇంగ్లాండ్- ఆస్ట్రేలియా జట్లు**

**• పెర్త్ వేదికగా తొలి టెస్టు ప్రారంభం**

టెస్టు క్రికెట్‌లో ప్రతిష్ఠాత్మక సిరీస్ యాషెస్ కు అంతా రెడీ అయ్యింది. ఆస్ట్రేలియా వేదికగా మరికొన్ని గంటల్లోనే ఈ సిరీస్ ప్రారంభం కానుంది. ఇంగ్లాండ్- ఆస్ట్రేలియా జట్ల మధ్య జరిగే ఈ యాషెస్ టెస్టు సిరీస్‌ను క్రికెట్‌లో అతిపెద్ద టెస్టు సిరీస్‌గా అభివర్ణిస్తారు. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా నవంబర్ 21న పెర్త్ వేదికగా తొలి టెస్టు ప్రారంభం కానుంది. ఈసారి ఈ సిరీస్‌కు ఆస్ట్రేలియా ఆతిథ్యం ఇస్తుంది. ఇరుజట్ల ఆటగాళ్లు ఇప్పటికే నెట్స్‌లో తీవ్రంగా శ్రమిస్తున్నారు. ద్వైపాక్షిక సిరీస్‌లు ఎన్ని ఉన్నప్పటికీ, ఇరుజట్లు ఈ సిరీస్‌ను మాత్రం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటాయి. ఈ సిరీస్‌లో నెగ్గాలని తీవ్రంగా ప్రయత్నిస్తాయి. ఈ క్రమంలోనే కాంట్రవర్సీలు, ప్రత్యర్థుల మధ్య మాటల యుద్ధాలు ఇవన్నీ ఇంకొక ఎత్తు! ఇందులో బ్యాటర్ సెంచరీ చేసినా, బౌలర్ ఐదు వికెట్లు కూల్చినా ఆ ప్లేయర్ పేరు మార్మోగిపోతుంది. అలాంటి సిరీస్‌కు ఆసీస్, ఇంగ్లాండ్ ప్లేయర్లు రెడీ అయ్యి, టెస్టు క్రికెట్ ఫ్యాన్స్‌కు ఫుల్ మజా ఇవ్వనున్నారు.ఆస్ట్రేలియా పిచ్‌లపై ఫాస్ట్ బౌలర్ల ఆధిపత్యం ఉంది. రేపు పెర్త్ స్టేడియంలో జరగనున్న యాషెస్ తొలి మ్యాచ్‌లోనూ పిచ్ పేసర్లకే సహకరించవచ్చు! అలాగే ఈ పిచ్‌పై టెస్టుల్లో ఆసీస్‌కు మంచి ట్రాక్ రికార్డ్ ఉంది. ఆతిథ్య ఆస్ట్రేలియా ఇక్కడ నాలుగు మ్యాచ్‌లు గెలిచింది. పెర్త్ స్టేడియంలో జరిగిన అన్ని టెస్ట్ మ్యాచ్‌ల్లో ముందుగా బ్యాటింగ్ చేసిన జట్టు గెలిచింది. అందుకే ఈ మ్యాచ్‌లో టాస్ కీలక పాత్ర పోషిస్తుంది. టాస్ గెలిచిన జట్టు ముందుగా బ్యాటింగ్ తీసుకనే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. పెర్త్ వేదికగా జరిగనున్న తొలి టెస్టు ఉదయం 7:50 గంటలకు ప్రారంభమవుతుంది. దీనికి అరగంట ముందు టాస్ పడుతుంది. టీవీలో స్టార్ స్పోర్ట్స్‌కు సంబంధించిన ఛానెళ్లలో లైవ్ చూడవచ్చు. అలాగే జియో హాట్‌స్టార్ ఓటీటీలో లైవ్ స్ట్రీమింగ్ చేయవచ్చు. అయితే దీనికి సబ్‌స్క్రిప్షన్ తీలుకోవాల్సి ఉంటుంది. కానీ జియో యూజర్లకు ఎంపిక చేసిన ప్లాన్‌పై ఫ్రీగా అందిస్తోంది. కాగా, ఈ సిరీస్ 1882- 83లో ప్రారంభమైంది. అంటే దీని చరిత్ర 140 సంవత్సరాలకు పైమాటే! ఇరు దేశాలకు ఈ సిరీస్ ప్రతిష్ఠాత్మకం. ఇప్పటిదాకా యాషెస్‌లో 73 సిరీస్‌లు జరిగాయి. చివరిసారిగా 2023లో సిరీస్ జరిగింది. అప్పుడు ఆస్ట్రేలియా విజేతగా నిలిచింది. ఓవరాల్‌గా ఆసీస్ 34సార్లు నెగ్గగా, ఇంగ్లాండ్ 32 సార్లు సిరీస్‌లో దక్కించుకుంది. 7 సిరీస్‌లు డ్రా గా ముగిశాయి. ఇక టెస్టుల విషయానికొస్తే, 364 టెస్టు మ్యాచ్‌ల్లో ఆసీస్- ఇంగ్లాండ్ తలపడ్డాయి. ఇందులోనూ ఆస్ట్రేలియా ఆధిపత్యం స్పష్టంగా కనిపిస్తుంది. ఆసీస్ 152 టెస్టుల్లో విజయం సాధించగా, ఇంగ్లాండ్ 112 మ్యాచ్‌ల్లో నెగ్గింది. మరో 97 మ్యాచ్‌లు డ్రా అయ్యాయి. ఇంగ్లాండ్ జట్టు: బెన్ డకెట్, జాక్ క్రాలే, ఓల్లీ పోప్, జో రూట్, హ్యారీ బ్రూక్, బెన్ స్టోక్స్ (కెప్టెన్), జేమీ స్మిత్ (వికెట్ కీపర్), గస్ అట్కిన్సన్, జోఫ్రా ఆర్చర్, మార్క్ వుడ్, బ్రైడాన్ కార్సే, షోయబ్ బషీర్, జాకబ్ బెథెల్, మాథ్యూ పాట్స్, జోష్ టోంగ్, విల్ జాక్స్ ఆస్ట్రేలియా జట్టు : ఉస్మాన్ ఖవాజా, జేక్ వెదరాల్, మార్నస్ లాబుషేన్,స్టీవ్ స్మిత్ (కెప్టెన్), ట్రావిస్ హెడ్, కామెరాన్ గ్రీన్, అలెక్స్ కేరీ (వికెట్ కీపర్), మిచెల్ స్టార్క్, నాథన్ లియాన్, బ్రెండన్ డాగెట్, స్కాట్ బోలాండ్, బ్యూ వెబ్‌స్టర్, జోష్ ఇంగ్లిస్, మైఖేల్ నెసెర్

# రింకూ సింగ్ అద్భుతమైన సెంచరీ



భారత జట్టు దక్షిణాఫ్రికాతో రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ ఆడుతోంది. నవంబర్ 22న గౌహతిలో జరిగే రెండవ, చివరి మ్యాచ్‌లో ఇరు జట్లు తలపడనున్నాయి. ఇంతలో, భారత స్టార్ ఎడమచేతి వాటం బ్యాట్స్‌మన్ రింకూ సింగ్ రంజీ ట్రోఫీలో తన బ్యాటింగ్‌తో సంచలనం సృష్టించాడు. రంజీ ట్రోఫీ మ్యాచ్‌లో రింకూ సింగ్ అద్భుతమైన సెంచరీ సాధించాడు. వరుసగా ఫోర్లు, సిక్సర్లు బాదాడు. భారత జట్టు తరపున టెస్ట్ క్రికెట్ ఆడటానికి తన సంసిద్ధతను కూడా అతను సూచించాడు.2025-26 రంజీ ట్రోఫీలో తమిళనాడుపై జరిగిన మ్యాచ్‌లో భారత యువ బ్యాట్స్‌మన్ రింకు సింగ్ అద్భుతమైన సెంచరీ సాధించాడు. అతను 247 బంతులు ఎదుర్కొని 176 పరుగులు చేశాడు. రింకు సింగ్ అద్భుతమైన ఇన్నింగ్స్‌తో ఉత్తరప్రదేశ్ తొలి ఇన్నింగ్స్ లో 460 పరుగులు చేసి తమిళనాడుపై ఐదు పరుగుల ఆధిక్యాన్ని సంపాదించింది. రింకు తన ప్రత్యేకమైన స్వభావాన్ని ప్రదర్శించి మైదానం అంతటా అద్భుతమైన షాట్లు ఆడాడు. ఉత్తరప్రదేశ్ మిడిల్ ఆర్డర్ బ్యాట్స్‌మన్ రింకు సింగ్ క్లిష్ట పరిస్థితుల్లో ఈ సెంచరీ చేశాడు. రింకు సింగ్ బ్యాటింగ్‌కు వచ్చే సమయానికి ఉత్తరప్రదేశ్ 149 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయింది. ఆ తర్వాత రింకు సింగ్ వచ్చి శివమ్ మావితో కలిసి అద్భుతమైన భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. జట్టును బలమైన స్థితిలో ఉంచాడు.ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఈ ఎడమచేతి వాటం బ్యాట్స్‌మన్ అద్భుతమైన రంజీ ట్రోఫీ సీజన్‌తో దేశీయ క్రికెట్‌లో తన సెంచరీల సంఖ్యను పెంచుకున్నాడు. తరచుగా అగ్రశ్రేణి %ఓ‌ష%20 బ్యాట్స్‌మన్‌గా పేరుగాంచిన రింకు సింగ్, టెస్ట్ క్రికెట్ ఆడే తన సామర్థ్యాన్ని మరోసారి ప్రదర్శించాడు. అతను దేశీయ క్రికెట్‌లో తన తొమ్మిదవ సెంచరీని సాధించాడు. భారత టెస్ట్ జట్టులో స్థానం కోసం తన వాదనను కూడా పదిలం చేసుకున్నాడు. ఈ సెంచరీ సెలెక్టర్లకు కూడా ఒక ముఖ్యమైన సందేశాన్ని పంపింది. రింకు సింగ్ దేశీయ టెస్ట్ కెరీర్‌లో 57 సగటుతో 3600 పరుగులు సాధించాడు. ఈ కాలంలో అతను తొమ్మిది సెంచరీలు, 22 హాఫ్ సెంచరీలు సాధించాడు. ఈ గణాంకాలు అతను రెడ్-బాల్ క్రికెట్‌లో కూడా స్థిరంగా పరుగులు సాధిస్తున్నాడని సూచిస్తున్నాయి. భవిష్యత్తులో అతను భారత టెస్ట్ జట్టులో కూడా స్థానం సంపాదించవచ్చు.

# పైరసీపై కొత్త పోరు..

## రూ.99కే సినిమా టికెట్ ప్రకటించిన ఈటీవీ విన్!




పైరసీపై పోరాటంలో భాగంగా ప్రముఖ ఓటీటీ సంస్థ ఈటీవీ విన్ ఒక కీలక ముందడుగు వేసింది. తమ సంస్థ నిర్మించిన 'రాజు వెడ్స్ రాంబాయి' సినిమా టికెట్ ధరను కేవలం రూ.99గా నిర్ణయించినట్లు ప్రకటించింది. సింగిల్ థియేటర్లలో ఈ ధర వర్తిస్తుండగా, మల్టీప్లెక్స్ థియేటర్లలో రూ.105గా ఉంటుందని తెలిపింది. ఈ నిర్ణయం ద్వారా ప్రేక్షకులను థియేటర్లకు రప్పించి, పైరసీని అరికట్టవచ్చని సంస్థ భావిస్తోంది. బుధవారం రాత్రి హైదరాబాద్‌లో 'రాజు వెడ్స్ రాంబాయి' ప్రీ-రిలీజ్ వేడుక జరిగింది. ఈ కార్యక్రమంలో ఈటీవీ విన్ బిజినెస్ హెడ్ సాయికృష్ణ మాట్లాడుతూ, "ఇటీవల ఐబొమ్మ రవి అరెస్ట్ తర్వాత, సినిమా టికెట్, పాప్‌కార్న్ ధరలు తగ్గితే థియేటర్లకు వస్తామని చాలా మంది అభిప్రాయపడ్డారు. వారి అభిప్రాయాన్ని గౌరవించే మేము ఈ నిర్ణయం తీసుకున్నాం" అని వివరించారు. రవిని అరెస్ట్ చేసిన తెలంగాణ పోలీసులకు ఆయన అభినందనలు తెలిపారు. గతంలో తమ సంస్థ నుంచి వచ్చిన 'క' సినిమాను పైరసీ కాకుండా విజయవంతంగా అడ్డుకున్నామని సాయికృష్ణ గుర్తుచేశారు. "పైరసీ మన నుంచే మొదలైంది, దాన్ని ఆపే బాధ్యత కూడా మనదే. ప్రతి ఒక్కరూ థియేటర్లలో సినిమా చూసి సహకరించాలి" అని ఆయన ప్రేక్షకులను కోరారు. అఖిల్, తేజస్విని జంటగా నటించిన ఈ చిత్రానికి సాయిలు కంపాటి దర్శకత్వం వహించారు. ఈ సినిమా నవంబర్ 21న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యువ హీరో కిరణ్ అబ్బవరం హాజరు కాగా, చిత్రబృందం మొత్తం పాల్గొంది.


# ఏప్రిల్లో ఉస్తాద్ భగత్ సింగ్



2023లో బ్రో మూవీతో పలకరించాక రెండేళ్లకు పైగా బాక్సాఫీస్ పోటీకి దూరంగా ఉన్న పవర్ స్టార్ పవన్ కళ్యాణ్.. ఈ ఏడాది రెండు నెలల వ్యవధిలో రెండు సినిమాలతో పలకరించాడు. జులైలో హరిహర వీరమల్లు రిలీజైతే.. సెప్టెంబర్లో ఓజీ విడుదలైంది. మొదటి సినిమా నిరాశపరిచినా.. రెండో మూవీ అభిమానులతో పాటు సామాన్య ప్రేక్షకులనూ మెప్పించింది. ఈ రెండు చిత్రాలను పూర్తి చేసిన వెంటనే పవన్.. ఉస్తాద్ భగత్ సింగ్ మూవీని కూడా టేకప్ చేయడం.. వరుసగా కాల్ షీట్స్ ఇచ్చి చకచకా తన పార్ట్ షూటింగ్ అంతా పూర్తి చేయడం తెలిసిందే. మరి ఈ మూవీ రిలీజ్ ఎప్పుడు అని అభిమానులు ఎదురు చూస్తున్నారు. ఐతే పవన్ తన పార్ట్ వరకు చిత్రీకరణ పూర్తి చేసినప్పటికీ.. ఇంకా కొంత షూట్ మిగిలే ఉండడంతో సినిమా కొంచెం ఆలస్యం కానున్నట్లు ఇప్పటికే చిత్ర వర్గాలు సంకేతాలు ఇచ్చాయి. వచ్చే రెండు మూడు నెలల్లో అయితే రిలీజ్‌కు స్కోప్ లేదు. అలాంటపుడు వేసవికే విడుదల ఉండొచ్చని భావిస్తున్నారు. ఇప్పుడు స్వయంగా నిర్మాత రవిశంకర్ ఉస్తాద్ భగత్ సింగ్ రిలీజ్ గురించి క్లారిటీ ఇచ్చారు. ఈ చిత్రం ఏప్రిల్లో విడుదలవుతుందని ఆయన ప్రకటించారు. తమ ప్రొడక్షన్లో రానున్న కొత్త చిత్రం ఆంధ్ర కింగ్ తాలూకా ప్రమోషన్లలో భాగంగా ఆయన తమ సంస్థ సినిమాల గురించి మాట్లాడారు. రామ్ చరణ్ పెద్ది మూవీ మార్చిలోనే రాబోతోందని నొక్కి వక్కాణించిన రవిశంకర్... ఉస్తాద్ భగత్ సింగ్ చిత్రీకరణ పూర్తి చేసుకుందని, వేసవిలో ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తామని తెలిపారు.సంక్రాంతికి సినిమాను రెడీ చేసే అవకాశమున్నా.. అప్పుడు చిరు సినిమా మన శంకర వరప్రసాద్ ఉండడంతో వేసవి వైపు దృష్టి మళ్లింది. మార్చిలో రామ్ చరణ్ సినిమా వస్తుంది కాబట్టి.. ఆ నెలను విడిచిపెట్టి ఏప్రిల్‌ను ఎంచుకున్నారు. మేలో ఎలాగూ చిరు మరో సినిమా విశ్వంభర వస్తుందనే అంచనాలున్నాయి. హరీష్ శంకర్ డైరెక్ట్ చేస్తున్న ఉస్తాద్ భగత్ సింగ్‌లో చిరు సరసన శ్రీలీల, రాశి ఖన్నా నటించారు.

# జపాన్ ఫ్యాన్స్‌ను కలిసేందుకు ప్రభాస్..

## ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్న డార్లింగ్!



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ తన జపాన్ అభిమానులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకునేందుకు సిద్ధమవుతున్నారు. తన సినిమాలకు జపాన్‌లో లభిస్తున్న ఆదరణ నేపథ్యంలో, అక్కడి అభిమానులను స్వయంగా కలిసేందుకు ఆయన వచ్చే నెలలో జపాన్ పర్యటనకు వెళ్లనున్నట్లు తెలుస్తోంది. ఈ పర్యటన కోసం ప్రస్తుతం నటిస్తున్న 'ఫౌజీ' సినిమా చిత్రీకరణ నుంచి ఆయన స్వల్ప విరామం తీసుకోనున్నారు.'బాహుబలి' నుంచి ఇటీవల విడుదలైన 'కల్కి 2898 ఎ.డి' వరకు ప్రభాస్ చిత్రాలు జపాన్‌లో భారీ విజయాన్ని సాధించాయి. దీంతో అక్కడ ఆయనకు బలమైన అభిమానగణం ఏర్పడింది. నిజానికి 'కల్కి' విడుదల సమయంలోనే జపాన్ వెళ్లాలని ప్రభాస్ భావించారు. అయితే, అప్పుడు కాలి గాయంతో బాధపడుతుండటంతో తన పర్యటనను వాయిదా వేసుకున్నారు. త్వరలోనే తప్పకుండా వస్తానని ఓ వీడియో సందేశం ద్వారా అభిమానులకు హామీ ఇచ్చారు.ఇప్పుడు ఆ వాగ్దానాన్ని నెరవేర్చేందుకు ఆయన సిద్ధమయ్యారు. మరోవైపు, ఈ నెలాఖరులో ప్రభాస్ తన కొత్త సినిమా 'స్పిరిట్'ను ప్రారంభించనున్నారు. ఈ చిత్రం కోసం ఆయన తన లుక్‌ను మార్చుకునే పనిలో ఉన్నారని సమాచారం. జపాన్ పర్యటన ముగించుకుని తిరిగి వచ్చాక, కొత్త సినిమాల షూటింగ్‌లతో పాటు 'రాజాసాబ్' ప్రచార కార్యక్రమాలతో ఆయన బిజీ అవ్వనున్నారు.

# మోడ్రన్ స్త్రీ: ఉపాసన ఫేవరిజంపై జాతీయ చర్చ

స్త్రీ ఆకాశంలో సగం. పురుషుడిలోను సగం. కానీ సంఘంలో స్త్రీ స్థానం ఎక్కడ ఉంది? మగువకు అర్ధరాత్రి స్వాతంత్ర్యం సంపూర్ణంగా అందుతోందా? ఇవన్నీ ఇప్పటికీ శేష ప్రశ్నలుగానే ఉన్నాయి. అయితే ఆడది తనకు తానుగా ఆర్థిక స్వావలంబన సాధించాలని, మానసిక శారీరక – ఆరోగ్యం సహా స్వయం ఉపాధిలోను సమృద్ధిగా ఉన్నప్పుడే తనను తాను సంస్కరించుకోగలదనే అభిప్రాయం వ్యక్తం చేసారు ఉపాసన. స్త్రీలు వివాహం చేసుకున్నా కెరీర్ ని కూడా కొనసాగించాలని, అయితే దీనికోసం భాగస్వామితో కలిసి నిర్ణయం తీసుకోవాలని ఉపాసన సూచించారు. నేటి మహిళలకు ఆర్థిక స్థిరత్వం చాలా అవసరం. తన కాళ్లపై తాను నిలబడాలి. అలాగే స్త్రీ ఇతరుల ఒత్తిడితో పని లేకుండా తనకు తగ్గ వ్యక్తిని ఎంపిక చేసుకునే అవకాశం ఉండాలి! అని కూడా ఉపాసన అన్నారు. నేటితరం ఇతరుల ఒత్తిడి కంటే నిజాయితీతో కూడిన సంబంధం కోసం వివాహం చేసుకోవాలని నిర్ణయించుకుంటున్నారని కూడా ఉపాసన అన్నారు. ప్రస్తుతం ఉపాసన అభిప్రాయం జాతీయ స్థాయిలో డిబేట్ గా మారింది. పెళ్లిలో అస్థిరత, గృహ హింస గురించి ఉపాసన గతంలో తన దృక్పథాన్ని వెల్లడించారు. స్త్రీలను గౌరవించి పూజించకపోతే దేవుడి గుడిలో దేవత విగ్రహం ఎందుకు? అని కూడా ప్రశ్నించారు. ఇప్పుడు స్త్రీ ఆర్థిక భద్రత గురించి, భర్త విషయంలో స్త్రీల ఎంపిక గురించి ఉపాసన సూటిగా మాట్లాడటం ఆసక్తిని పెంచుతోంది. కెరీర్– పెళ్లి కచ్చితంగా అమ్మాయి విషయంలో కలిసే ఉండాలని కూడా కుండబద్దలు కొట్టారు. ప్రతి స్త్రీ భవిష్యత్ ని భద్రంగా ఉంచుకోవాలనే అభిప్రాయాన్ని వ్యక్తం చేసారు. స్త్రీలు తమ ఆరోగ్యం విషయంలో జాగ్రత్తగా ఉండాలి. మానసిక శ్రేయస్సు చాలా ముఖ్యమని కూడా సూచించారు. మహిళలు తమ సొంత లక్ష్యాలను, సంతృప్తికరమైన జీవితాన్ని గడపడానికి టైమ్ ని మ్యానేజ్ చేయడం నేర్చుకోవాలని కూడా అన్నారు. ఉపాసన ఆదర్శవంతమైన సూచనలపై ఇప్పుడు జాతీయ స్థాయిలో డిబేట్ కొనసాగుతోంది. ఉపాసనపై నెటిజనులు ప్రశంసలు కురిపిస్తున్నారు.



# అందాల భామకి ఎక్కడ తేడా కొడుతుంది..?



అందం అభినయం ఉంటే చాలు వరుస ఛాన్స్ లు వచ్చేస్తాయి. కానీ ఆ రెండిటిలో పాటు లక్ అనే ఫ్యాక్టర్ కూడా ఉండాలి లేదంటే కాస్త ఇబ్బంది పడక తప్పదు. ప్రస్తుతం అలాంటి పరిస్థితుల్లోనే ఉంది అందాల భామ భాగ్య శ్రీ బోర్స్. మామూలుగా అయితే రవితేజ సినిమాతో ఎంట్రీ ఇచ్చిన హీరోయిన్ కి హిట్ క్రేజ్ రావడమే కాదు కెరీర్ అదిరిపోతుంది. అదే దారిలో మిస్టర్ బచ్చన్ తో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చింది భాగ్య శ్రీ బోర్స్. ఐతే ఆ సినిమా కమర్షియల్ గా వర్క్ అవుట్ కాలేదు కాబట్టి ఫస్ట్ షాక్ తగిలినట్టు అయ్యింది.భాగ్య శ్రీ బోర్స్ థర్డ్ అటెంప్ట్ గా వచ్చిన కాంత.. ఐతే అది ఫ్లాప్ అయినా అమ్మడికి వరుస ఛాన్స్ లు వచ్చాయి. రెండో సినిమాగా రిలీజైన విజయ్ దేవరకొండ కింగ్ డమ్ మీద చాలా హోప్స్ పెట్టుకుంది భాగ్య శ్రీ. ఐతే ఆ సినిమా కూడా నిరాశపరచింది. ముఖ్యంగా భాగ్య శ్రీ రోల్ కూడా రన్ టైమ్ లిమిటేషన్స్ వల్ల క్లారిటీ లేకుండా పోయింది. ఇక థర్డ్ అటెంప్ట్ గా వచ్చిన కాంత సినిమా కూడా కమర్షియల్ సక్సెస్ అందుకోలేదు. తెలుగులో దుల్కర్ సినిమా అంటే కచ్చితంగా సూపర్ హిట్టే అనే రేంజ్ క్రేజ్ ఏర్పరచుకున్నాడు. అలాంటి దుల్కర్ తో కాంత సినిమా చేసిన భాగ్య శ్రీ ఆ సినిమాతో కూడా ఫెయిల్యూర్ చవిచూసింది. ఐతే 3 సినిమాల్లో కింగ్ డమ్ లో తప్పితే మిగతా రెండిటిలో అటు గ్లామర్ పరంగా యాక్టింగ్ పరంగా భాగ్య శ్రీకి మంచి మార్కులే వేశారు ఆడియన్స్. రామ్ తో జత కట్టిన ఈ అమ్మడు.. ఇక ఫైనల్ గా అమ్మడి చేతిలో ఉన్న ఒకే ఒక్క సినిమా ఆంధ్రా కింగ్ తాలూకా. రామ్ తో జత కట్టిన ఈ అమ్మడు అతనితో తొలి హిట్ అందుకుంటుందా అన్నది ఎగ్జైటింగ్ గా ఉంది. రామ్ తో తొలి పరిచయమైన ఇలియానా, కీర్తి సురేష్ లాంటి వాళ్లు స్టార్ హీరోయిన్స్ గా ఒక రేంజ్ కి వెళ్లారు. మరి అదే దారిలో భాగ్యానికి రామ్ సినిమా సక్సెస్ అందిస్తుందేమో చూడాలి. రామ్ భాగ్య శ్రీ చేసిన ఆంధ్రా కింగ్ తాలూకా సినిమా ప్రమోషన్స్ అయితే ఇంప్రెసివ్ గా ఉన్నాయి.. ఈ సినిమా ఒక ఫ్యాన్ బయోపిక్ గా మేకర్స్ చెబుతూ వస్తున్నారు. మరి సినిమాతో భాగ్యానికి ఏమేరకు లక్ కలిసి వస్తుందో చూడాలి. ఆంధ్రా కింగ్ తాలూకా రిజల్ట్ ని బట్టే భాగ్య శ్రీ కెరీర్ ఆధారపడి ఉంటుందని చెప్పొచ్చు. ముఖ్యంగా సినిమా హిట్ పడితే అమ్మడు కూడా మరింత రెచ్చిపోదామనే ప్లాన్ తోనే ఉంది. మరి భాగ్యం కోరుకున్న ఆ ఒక్క హిట్ సినిమా ఆంధ్రా కింగ్ అవుతుందా లేదా అన్నది ఈ మంత్ ఎండ్ సినిమా రిలీజ్ అయ్యాక తెలుస్తుంది. హీరో రామ్ కూడా ఆంధ్రా కింగ్ తాలూకా సినిమా మీద చాలా హోప్స్ పెట్టుకునాడు. అతను కూడా ఈమధ్య వరుస ఫ్లాపులతో కెరీర్ ట్రాక్ తప్పాడు.

# 'కొదమసింహం' రీ రిలీజ్..

## పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకున్న చిరంజీవి



మెగాస్టార్ చిరంజీవి నటించిన క్లాసిక్ కౌబాయ్ చిత్రం 'కొదమసింహం' 35 ఏళ్ల తర్వాత మళ్లీ థియేటర్లలో సందడి చేయనుంది. 1990లో విడుదలైన ఈ సినిమాను ఈ నెల 21న రీ రిలీజ్ చేయనున్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో చిత్ర యూనిట్ ప్రెస్ మీట్ నిర్వహించింది. ఈ కార్యక్రమానికి చిరంజీవి హాజరుకాకపోయినా, ఓ స్పెషల్ వీడియో ద్వారా సినిమాకు సంబంధించిన మధుర జ్ఞాపకాలను పంచుకున్నారు.కౌబాయ్ సినిమాలంటే తనకు చాలా ఇష్టమని, కానీ అలాంటి చిత్రంలో తాను నటిస్తానని ఎప్పుడూ ఊహించలేదని చిరంజీవి అన్నారు. "అప్పటికే కృష్ణ గారు నటించిన 'మోసగాళ్లకు మోసగాడు' సంచలనం సృష్టించింది. ఆ సమయంలో మరో కౌబాయ్ సినిమా చేయడం సాహసమే. నిర్మాత కైకాల నాగేశ్వరరావు గారు దర్శకుడు మురళీ మోహన్ రావును పరిచయం చేసి కథ చెప్పించారు. కథ నచ్చడంతో వెంటనే అంగీకరించాను. తొలిసారి గడ్డం పెంచి నటించిన సినిమా ఇదే" అని గుర్తుచేసుకున్నారు. ఈ చిత్రంలో మోహన్‌బాబు పోషించిన 'సుడిగాలి' పాత్ర తన ఫేవరెట్ అని చిరంజీవి తెలిపారు. ఆ పాత్రకు మోహన్‌బాబు తప్ప మరెవరూ న్యాయం చేయలేరని ప్రశంసించారు. లెజెండరీ నటుడు ప్రాణ్‌తో కలిసి పనిచేయడం అదృష్టమన్నారు. రాజ్–కోటి అద్భుతమైన సంగీతం అందించారని, ప్రభుదేవా కొరియోగ్రఫీ హైలైట్‌గా నిలిచిందని చెప్పారు. ఓ పాటలో గోడపైకి డ్యాన్స్ చేస్తూ వెళ్లే సీన్‌ను హాలీవుడ్ సినిమా స్ఫూర్తితో తీశామని, అప్పట్లో అది అందరినీ ఆశ్చర్యపరిచిందని అన్నారు. ఈ సినిమాతో రామ్ చరణ్‌కు ఉన్న అనుబంధాన్ని కూడా చిరంజీవి పంచుకున్నారు. "చిన్నప్పుడు చరణ్ భోజనం చేయాలంటే వాళ్లమ్మ ఈ సినిమా క్యాసెట్ పెట్టాల్సిందే. అప్పుడే వాడు అన్నం తినేవాడు" అని నవ్వుతూ చెప్పారు. ఈ తరం ప్రేక్షకులు కూడా 'కొదమసింహం' చిత్రాన్ని తప్పకుండా ఆస్వాదిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.